# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 78 | మంగళవారం 18-03-2025 | పేజీలు : 12 | వెల-6


## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు.

పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 17

రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు గుర్తించాం.

రూ.70 కోట్లు రికవరీ, 31 మందిపై చర్యలు తీసుకున్నాం.

పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



## త్రిభాషా విధానంలో తప్పేముంది?

వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం

ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

త్రిభాషా విధానాన్ని సమర్థించిన వైనం

ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత

ఉపయోగం అని వెల్లడి



# పదవ తరగతి పరీక్ష విద్యార్థులకు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం.

బైర్లూటి ప్రభుత్వ గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ నిర్వాకం.

15 కిలోమీటర్ల దూరంలోని ఆత్మకూరు పరీక్షా కేంద్రాలకు బాలికలను డొక్కు ఆటోలలో తరలించిన ప్రిన్సిపల్.

సిద్దాపురం చెరువు సమీపంలో విద్యార్థుల ఆటో అదుపుతప్పిన ఆటో.

క్షణాల్లో తప్పిన పెను ప్రమాదం.

ఆటో లారీని ఢీ కొట్టి ఉంటే .. 15 మందికి పైగా విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందేవారు.

నంద్యాల జిల్లా కలెక్టర్, డీఈవో అధికారులు మా పిల్లలను కాపాడమని మొరపెట్టుకుంటున్న గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు.




వివరాలు 8లో


ఆత్మకూరు మార్చి 17 పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలను చేరుకోవాలని హడావుడిగా పరుగులు తీశారు. అయితే ఆత్మకూరు కు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న చెంచు గిరిజనుల కోసం ఏర్పాటుచేసిన గిరిజన ఆశ్రమ పాఠశాలలోని బాలికలు పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం ఏడున్నర గంటలు దాటిన ఆ పాఠశాల ప్రిన్సిపల్ హాల్ టికెట్లు ఇవ్వకపోగా నంద్యాల నుంచి ఏడున్నర గంటలకు బైర్లూటి హాస్టల్ చేరుకుంది. 34 మందికి పైగా బాలికలు 15 కిలోమీటర్ల దూరంలోని ఆత్మకూరులోని ఏడు కేంద్రాల్లో పరీక్షలు రాసేందుకు ఉదయం ఎనిమిది గంటలకు ఆయా కేంద్రాల్లో ఉండాల్సి ఉండగా

## ఇంతకీ జిల్లా విద్య అధికారి ఉన్నారా ?

పర్మిషన్ లేని శ్రీ చైతన్య విద్యాసంస్థల ని ప్రోత్సహిస్తున్న విద్య అధికారులు

డోన్ పట్టణం లోని శ్రీ చైతన్య విద్య సంస్థలకు తాళం వేస్తారా ? ? ?

మండల ఉపవిద్యాధికారి కార్యాలయం కు తాళం వేయ మంటారా ?

తల్లీ దండ్రులకు మా మనవి మీ పిల్లల్ని శ్రీ చైతన్య విద్య సంస్థలో చేరే ముందు ఒకసారి ఆలోచించండి.


2లో


పల్లె వెలుగుమార్చి 17 డోన్



## బీసీ బిల్లులకు జై!




2లో




# ఎస్సీ వర్గీకరణకు ఓకే

అమరావతి చీఫ్ బ్యూరో నందిపత్రిక

ఏకసభ్య కమిషన్ నివేదికకు మంత్రివర్గం ఆమోదం

మూడు కేటగిరీలుగా ఎస్సీలు

గ్రూప్-1, 2, 3గా రెల్లి, మాదిగ, మాల ఉపకులాల వర్గీకరణ

ఈ సమావేశాల్లోనే అసెంబ్లీకి నివేదిక

ప్రత్యేక చర్చ అనంతరం కేంద్రానికి

రాష్ట్రం యూనిట్‌గా అమలుకు నిర్ణయం

విభేదిస్తున్న మాల సామాజిక వర్గం

రాష్ట్రం యూనిట్.. 200 రోస్టర్ పాయింట్లు


-మిగతా2లో


రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రభుత్వం నిర?యించింది. రాజీవ్‌రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. వీటి ప్రకారం రోస్టర్ పాయింట్లను 200గా నిర?యించింది. జిల్లాను యూనిట్‌గా చేసుకుని అమలు చేయాలని కొంత మంది మంత్రులు కోరగా, అలా చేస్తే న్యాయపరమైన సమస్యలు వస్తాయని అధికారులు తెలిపినట్లు సమాచారం. 2026లో జనగణన జరిగాక జిల్లాలవారీగా అమలు చేసే అంశాన్ని పరిశీలిద్దామని, ప్రస్తుతానికి నివేదికను ఉన్నది ఉన్నట్టుగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది.

ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ నివేదికను ఆమోదించారు. దీనిని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే

## వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారు:

సభా సమావేశాల నుంచి నేడు వైసీపీ సభ్యుల వాకౌట్

బయట ఉన్న వైసీపీ సభ్యులను మార్షల్స్ సాయంతో లోపలికి తీసుకురావాలన్న లోకేశ్


2లో


ఛైర్మన్ కు ఆ అధికారం ఉందని వెల్లడి



వైసీపీ హయాంలో టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు ప్రయత్నించారని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పుడు ఆ అంశంపై సభలో చర్చలో పాల్గొనకుండా, వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారని ధ్వజమెత్తారు. శాసనమండలిలో 2019-24 మధ్య అవినీతి,

## టన్నుల్లో స్మగ్లింగ్.. గ్రాముల్లో పట్టివేత



# ఎస్సీ వర్గీకరణకు ఓకే

ప్రవేశ పెట్టనున్నారు. అనంతరం, దీనిపై ప్రత్యేక చర్చను చేపట్టి సభ ఆమోదం తీసుకుని.. ఆ వెంటనే కేంద్రానికి పంపించనున్నారు. కాగా.. ఏకసభ్య కమిషన్ రాష్ట్రంలోని ఎస్సీలను గ్రూప్-1, 2, 3లుగా విభజించింది.

గత ఏడాది నవంబరు 15న ఏకసభ్య కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం 2 నెలల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా రాష్ట్రంలోని ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. 13 ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ సంఘాలు, మేధావులు, ఉద్యోగుల నుంచి వినతులు తీసుకున్నారు. ఎస్సీల్లోని అన్ని ఉపకులాల నేతలు, ఉద్యోగ సంఘాలతో చర్చించారు. కొన్నిచోట్ల వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు వినతిపత్రాలు అందించారు. ఎస్సీల్లో ఏయే వర్గాలు ప్రభుత్వ ప్రయోజనాలను సమానంగా పొందలేక పోయాయన్న విషయంపై కమిషన్ ద ృష్టి సారించింది. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరించి, ఎస్సీ ఉపకులాల జనాభాపై కూడా ద ృష్టి పెట్టింది. 2024 జనవరిలో అప్పటి వైసీపీ ప్రభుత్వం కులగణన చేపట్టింది. ఆ గణాంకాలను కూడా పరిగణనలోకి తీసుకుంది. ఎస్సీల్లో ఆయా వర్గాలు ప్రభుత్వ రంగంలో అవకాశాలు పొందలేకపోవడంపై ద ృష్టి పెట్టింది. ఎస్సీల్లో మాదిగలు ప్రభుత్వ ఉద్యోగాల్లో అతి తక్కువ భాగస్వామ్యం కలిగి ఉన్నారని గుర్తించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా ఉద్యోగాల్లో ఎస్సీల్లోని ఏ ఉపకులం వారు ఎంతమంది ఉన్నారన్న గణాంకాలు తెలుసుకుంది.

**అందరి అభిప్రాయాలు తీసుకుని..**

గత ఏడాది నవంబరు 7న సచివాలయంలో 23 మంది కూటమి దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతోపాటు ఎన్నికల హామీపై కూడా వారితో చర్చించారు. జనాభా దామాషా పద్ధతిలో జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ అమలు చేస్తామన్నారు. వర్గీకరణ అమలుపై కమిషన్ వేయాలని నిర?యం తీసుకున్నట్లు ఎమ్మెల్యేలకు వివరించారు. అప్పటి నుంచి అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకసభ్య కమిషన్‌ను నియమించారు. చంద్రబాబుతో సమావేశానికి ముందే కూటమి దళిత ఎమ్మెల్యేలు సమావేశమై దళితుల సమస్యలను చర్చించారు. టీడీపీ మేనిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన చేపడతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో జనాభా ప్రాతిపదికన ఈ రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ఏ, బీ, సీ, డీలుగా కాకుండా ఏ, బీ, సీలు వర్గీకరించాలని సూచించారు. గత ప్రభుత్వం కూడా కార్పొరేషన్లను మూడు కులాలకు మాత్రమే ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. మాదిగ, మాల, రెల్లి, ఇతర వర్గాలుగా విభజించాలని కోరారు. ఎస్సీ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లను 16 నుంచి 18 శాతానికి పెంచాలని ఎమ్మెల్యేలు కోరారు.

**నివేదికపై అభ్యంతరాలు ఇవీ...** ఏకసభ్య కమిషన్.. గత వైసీపీ ప్రభుత్వం వలంటీర్ల ద్వారా చేపట్టిన గణనను ప్రాతిపదికగా చేసుకుంది. అయితే, ఆ సర్వే లోపభూయిష్టంగా ఉందన్న ఫిర్యాదులు వచ్చాయి. దీంతో సదరు సర్వేను పునఃసమీక్షించాలని ఎస్సీ మాల సామాజిక వర్గ నేతలు కోరుతున్నారు గతంలో జరిగిన ప్రభుత్వ ఉద్యోగ నియామక దరఖాస్తుల్లో ఎస్సీ ఉపకులాలను పేర్కొనలేదని, జాబితాల్లోనూ తప్పులున్నాయని చెబుతున్నారు.

కొత్తగా పెరిగిన జనాభాను ద ృష్టిలో ఉంచుకుని కుల గణన చేపట్టాలని, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల సర్వేను పరిగణనలోకి తీసుకోవద్దని కోరుతున్నారు వైసీపీ హయాం నాటి సర్వే ఆధారంగా నిర?యించే వర్గీకరణ.. అన్ని వర్గాలకు న్యాయం చేయదని అంటున్నారు.రాష్ట్రంలో 26 జిల్లాలు ఉంటే కమిషన్ ఉమ్మడి 13 జిల్లాల్లోనే పర్యటించిందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉపకులాల నివాసిత ప్రాంతాల్లో కమిషన్ పర్యటించలేదని అంటున్నారు.100 రోజుల్లో నివేదిక అనేది చాలా తక్కువ సమయమని, కేవలం డీఎస్సీలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు హడావుడి చేశారని ఆరోపిస్తున్నారు.జస్టిస్ రామచంద్ర కమిషన్‌ను 1996లో నియమిస్తే.. నివేదిక 1997లో ఇచ్చిందని, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్‌ను 2006లో నియమిస్తే 2007లో నివేదిక ఇచ్చారని.. ప్రస్తుత అధ్యయనం అతి తక్కువ సమయంలో పూర్తి చేశారని పేర్కొంటున్నారు. ఆయా శాఖలపై అనుభవం లేని రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించడమెందుకని, రిటైర్డ్ జడ్జితో కమిషన్ వేసి ఉంటే బాగుండేదని చెబుతున్నారు.

# బీసీ బిల్లులకు జై!

**.వెనకబడిన వర్గాల కోటా 29 నుంచి 42 శాతానికి**

**సర్పంచ్ నుంచి మేయర్ దాకా..**

**విద్య, ఉద్యోగాల్లోనూ**

**రెండు బీసీ బిల్లులకు శాసనసభ ఆమోదం**

**నేడు మండలికి.. ఆమోదం తర్వాత గవర్నర్‌కు**

**ఆయన పరిశీలించి రాష్ట్రపతికి పంపిస్తారు**

**పార్లమెంటులో 2/3 మెజారిటీతో ఆమోదం తప్పనిసరి**

**రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెడితేనే చట్టబద్ధత**

**రిజర్వేషన్ల తేనెతుట్టెను కేంద్రం కదుపుతుందా!?**

స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. దాంతో, మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపనుంది. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపనున్నారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ (స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటులో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటుంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర?యం తీసుకోవాల్సి ఉంటుంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

**ప్రత్యేక కమిషన్.. అధ్యయనం అందుకే** అసాధారణ పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావాలంటే.. అందుకు కారణాలు, అవసరమైన గణాంక సమాచారం ఉండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 (4) ప్రకారం ప్రత్యేక పరిస్థితుల్లో రిజర్వేషన్ల చేయడం ద్వారా నియామకాలు లేదా పోస్టుల్లో 50 మించవచ్చని తీర్పు ఇచ్చింది. అలాగే, రిజర్వేషన్లను పెంచాలని భావిస్తున్న ఆయా వర్గాలు తమకు తగిన ప్రాతిని?ధ్యం లేదనే వివరాలను సమగ్ర గణాంకాలతో వివరించాలని నిర్దేశించింది. అప్పుడే రిజర్వేషన్ల పెంపునకు పార్లమెంటులో ఆమోదం లభిస్తుంది. అందుకే.. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వరరావు నేత ృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ప్రత్యేకంగా (డెడికేటెడ్ కమిషన్) ఏర్పాటు చేసింది. నిజానికి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు బూసాని వెంకటేశ్వరరావు నేత ృత్వంలో 2024 నవంబరులో డెడికేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే, విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన బాధ్యతను కూడా ఈ ఏడాది ఫిబ్రవరి 27న ఆయన నేత ృత్వంలోని ఏకసభ్య కమిషన్‌కే అప్పగించింది. ఈ కమిషన్ రిజర్వేషన్లను పెంచడానికి కారణాలను అధ్యయనం చేసిందని బిల్లులో పేర్కొంది. అంతకు ముందు రాష్ట్రంలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేను కమిషన్ సేకరించి క్రోడీకరించిందని, క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధ్యయనం చేసి రిజర్వేషన్లు పెంచాలని సూచిస్తూ ఈ ఏడాది మార్చిలో నివేదిక ఇచ్చిందని పేర్కొంది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు సామాజికంగా, ఆర్థికంగా, విద్య పరంగా ఇంకా వెనకబాటుతనంలోనే కొనసాగుతున్నాయని స్పష్టం చేసిందని పేర్కొంది. అయితే, రిజర్వేషన్ల తేనెతుట్టెను కేంద్ర ప్రభుత్వం కదుపుతుందా!? బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ఒప్పుకుంటుందా!? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!!

**జాతీయ పార్టీల నేతలను కలుద్దాం! కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేల భేటీలో నిర?యం** స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు జాతీయ పార్టీల మద్దతు కూడగట్టాలని కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేల సమావేశంలో నిర?యించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని మంత్రి పొన్నం చాంబర్‌లో ఎమ్మెల్యే భేటీ జరిగింది. ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, ప్రకాశ్‌గౌడ్, ఈర్లపల్లి శంకర్, మక్కాన్‌సింగ్ ఠాకూర్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ బిల్లులపై జాతీయ పార్టీల ఆమోదం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , మంత్రులతో కలిసి కార్యాచరణ అమలు చేయాలని నిర?యం తీసుకున్నారు.

**అసెంబ్లీకి చేరిన ఎస్సీ వర్గీకరణ**

బిల్లును సభలో ప్రవేశపెట్టిన మంత్రి దామోదర నేడు చర్చ.. ఆమోదించే అవకాశం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం శుభం కార్డు వేయనుంది. రిటైర్డ్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అఖ్తర్ నేత ృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర?యించింది. ఈ మేరకు 'తెలంగాణ షెడ్యూల్డు కులాలు (రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ) బిల్లు-2025'ను మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై మంగళవారం చర్చించి.. ఆమోదం తెలపనున్నారు. బిల్లును సభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా వర్గీకరణ ఆవశ్యకతను అందులో పేర్కొంది. ఇందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు సహా పలు అంశాలను తెలిపింది. వర్గీకరణ విషయంలో రాష్ట్రాలే నిర?యాలు తీసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం నుంచి ఇప్పటి వరకూ తీసుకున్న నిర?యాలు, చర్యలను తెలిపింది. వర్గీకరణపై అధ్యయనానికి రిటైర్డ్ జస్టిస్ నేత ృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేశామని, 59 షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన అక్షరాస్యత, ఉపాధి, ప్రవేశాలు, నియామకాలు, ఆర్థిక సహాయం, రాజకీయ ప్రాతిని?ధ్యానికి సంబంధించిన వివరాలను కమిషన్ సేకరించిందని, క్షేత్ర స్థాయిలోనూ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని వివరించింది. సదరు కమిషన్ రాష్ట్రంలోని ఎస్సీలను 3 గ్రూపులుగా విభజించిందని, గ్రూప్-1లో 15బీ గ్రూప్-2లో 18బీ గ్రూప్-3లో 26 కులాలను చేర్చినట్లు తెలిపింది. మూడు గ్రూపుల్లోని 59 కులాలకు 15 శాతం రిజర్వేషన్‌ను కేటాయించిందని పేర్కొంది. గ్రూపు-1లో సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడిన, పట్టించుకోని కులాలను చేర్చి వీరికి 1 శాతం, గ్రూపు-2లో మధ్యస్థంగా లబ్ధి పొందిన కులాలను చేర్చి 9 శాతం, గ్రూపు-3లో మెరుగైన ప్రయోజనం పొందిన కులాలను చేర్చి వీరికి 5 శాతం రిజర్వేషన్లను సిఫారసు చేసినట్లు తెలిపింది. దీనిపై జాతీయ ఎస్సీ కమిషన్‌ను కూడా సంప్రదించామని తెలిపింది. రిజర్వేషన్ ఫలాలు అందరికీ సమానంగా అందాలనే ద ృక్పథంతో వర్గీకరణ చేశామని, ఈ విషయంలో రాజ్యాంగంలోని షెడ్యూల్ 1950లో జోక్యం చేసుకోకుండా వర్గీకరణ చట్టం తీసుకు రావాలని నిర?యించామని బిల్లులో పేర్కొంది. దీనిని రాజ్యాంగంలోని 200వ ఆర్టికల్ కింద గవర్నర్ ఆమోదం కోసం పంపనున్నట్టు తెలిపింది

# ఇంతకీ జిల్లా విద్య అధికారి ఉన్నారా ?

డోన్ పట్టణం లో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆయా విద్య స%శీ%స్థల పై చర్యలు తీసుకోవడానికి ముందుకు రాని మండల మరియు జిల్లా అధికారులు, అసలు జిల్లా విద్య అధికారి అనేవారు ఉన్నారా? లేక లేర అనేది ప్రశ్నతంగా ఉంది. డోన్ పట్టణం లోని శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యాలకు విద్య అధికారులు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యలు కొత్త కొత్త చదువుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ తల్లీ దండ్రులకు కూడా మరియద ఇవ్వని వైనం డోన్ పట్టణం లోని శ్రీ చైత్యన విద్య సంస్థ లో కనిపిస్తుంది. అసలు శ్రీ చైతన్య విద్య సంస్థకు పర్మిషన్లు లేకపోయినా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు మరియు పాఠశాలలో పాఠ్య, నోట్ పుస్తకాలను అమ్ముకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల సమాచార యాప్ లు, ఎక్ట్ర యాక్టివిటీస్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను దోచుకుంటున్నారని , మండల, జిల్లా విద్య అధికారులు కొమ్ము కాస్తున్నారే తప్ప ఆ పాఠశాలలపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని వారి దోపిడీకి పరోక్షంగా విద్యాధికారులే సహకరిస్తున్నారని ఎస్టీ,ఎస్సీ,బీసీ,మైనారిటీ,విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి ఆరోపించారు. ఇప్పటికైనా విద్య అధికారులు డోన్ లోని శ్రీ చైత్యన విద్య సంస్థకు తాళం వేయకపోతే-మండల మరియు జిల్లా ఉప విద్యాధికారుల కార్యాలయలకు మేము తాళం వేసే పరిస్థితి తెచ్చుకొంటారా అని హెచ్చరించారు. తక్షణమే శ్రీ చైత్యన విద్య సంస్థ పైన చర్యయలు తీసుకోకపోతే విద్యార్థి ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపునిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేష్ , మనోజ్,వంశీ,మదన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారు:

అక్రమాలపై చర్చను నిరసిస్తూ వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందించారు. "సభా సమావేశాల అజెండా బీఏసీ నిర?యిస్తుంది. అందరూ చర్చించి నిర?యం తీసుకున్నారు. 2019-24 మధ్య జరిగిన అవినీతి, అక్రమాలు, కుంభకోణాల అంశంపై చర్చకు అనుమతిస్తూ మండలి ఛైర్మన్ ఆదేశాలు జారీచేశారు. బీఏసీలో వైసీపీ సభ్యులు అంగీకరించారు. చర్చలో వైసీపీ సభ్యులు 2014-19 మధ్య జరిగిన పాలనపై ఆరోపణలు చేసి.. ఇప్పుడు సమాధానం ఇస్తుండగా వాకౌట్ చేస్తున్నారు. వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతారు. సమాధానానికి సమయం ఇవ్వరు. మేం సమాధానం ఇచ్చే సమయంలో సభలో ఉండరు. ఇది మొదటిసారి కాదు... పదేపదే ఈ విధంగా చేస్తున్నారు. గతంలో మార్షల్స్ ను పెట్టి సభను నడిపించిన పరిస్థితి చూశాం. ఇప్పుడు మార్షల్స్ ను పెట్టి బయట ఉన్న సభ్యులను సభకు తీసుకురావాలని ఛైర్మన్ ను కోరుతున్నాం. ఆ అధికారం ఛైర్మన్ కు ఉంది. 2014-19 మధ్య పాలనపై వైసీపీ సభ్యులు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కేసులు పెట్టారో చూశాం. చేయని తప్పునకు చంద్రబాబు గారిని 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. మొదట రూ.3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత రూ.300 కోట్లని, తర్వాత రూ.27 కోట్లు అని అన్నారు. చేయని తప్పునకు జైలుకు పంపారు. అచ్చెన్నాయుడు గారిని, ధూళిపాళ్ల నరేంద్ర గారిని, కొల్లు రవీంద్ర గారిని, నారాయణ గారిని.. అందరినీ ఇబ్బంది పెట్టారు. చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. ఇవన్నీ బయటపడతాయని భయపడుతున్నారా? ఆరోపణలు చేసి పారిపోతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. మా నాయకులు చేయని తప్పులకు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు యత్నించారు. ఆ కేసులపై చర్చించాలి. నాపైనా 23 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. హత్నాయత్నం కేసు పెట్టారు. చర్చకు లేకుండా పారిపోయారు. ఇది సరికాదు" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

**సర్వే విభాగం అధికారిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలంటూ పిటిషన్**

**కేసు విచారణ సాగుతున్న నేపథ్యంలో అవకాశం కల్పించలేమన్న హైకోర్టు**

**పిటిషన్‌లో సరైన కారణాలు చూపించలేదన్న హైకోర్టు**



ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్ రెడ్డి పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో సర్వే విభాగం అధికారిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అనుమతివ్వాలని బీవీ శ్రీనివాస్ రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా, కేసు విచారణ సాగుతున్న నేపథ్యంలో అవకాశం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. క్రాస్ ఎగ్జామినేషన్ కోసం బీవీ శ్రీనివాస్ రెడ్డి సరైన కారణాలు చూపలేదని తెలిపింది ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు అరెస్టయ్యారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉన్నారు. కేసు విచారణలో భాగంగా ఓబులాపురం గనులను పరిశీలించిన సర్వే విభాగం అధికారి అక్రమాలు చోటు చేసుకున్నట్లు నివేదికను ఇచ్చారు. సీబీఐ కోర్టులో గత ఏడాది ఈ అధికారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. సర్వే విభాగం అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారంటూ ఆరు నెలల తర్వాత సీబీఐ కోర్టులో బీవీ శ్రీనివాస్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయనను మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. సీబీఐ కోర్టు ఉత్తర్వులను ఆయన తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణ దశలో ఉన్నందున పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ కోర్టు ఈ కేసును వేగంగా విచారిస్తోందని హైకోర్టు తెలిపింది. ఈ దశలో సాక్షిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వలేమని తెలిపింది.

# వైవీ సుబ్బారెడ్డి తల్లి మృతి పట్ల దిగ్భ్రాంతివ్యక్తం చేసిన జగన్

**అనారోగ్యంతో బాధపడుతున్న వైవీ సుబ్బారెడ్డి తల్లి**

**సోమవారం వేకువజామున కన్నుమూత**

**రేపు మేదరమెట్లలో అంత్యక్రియలు**

**హాజరుకానున్న జగన్!**



వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తల్లి యర్రం పిచ్చమ్మ (85) ఈ వేకువజామున కన్నుమూసిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వైవీ సుబ్బారెడ్డికి మాత ృవియోగం కలగడం పట్ల వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పిచ్చమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కాగా, వైవీ సుబ్బారెడ్డి తల్లి అంత్యక్రియలు రేపు బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఉదయం 10.30 గంటలకు జరగనున్నాయి. పిచ్చమ్మ అంత్యక్రియలకు జగన్ కూడా హాజరవుతారని తెలుస్తోంది.

# ఆలుమగలు ఎవరిదారి వారిది

మంత్రాలయం మార్చి17, (నందిదినపత్రిక ప్రతినిధి) సోషల్ మీడియాలో ఓపోస్టు తెగ వైరల్ అవుతోంది.అది పెళ్లి గురించి. కుంటున్నారు. ఇంతకీ ఏంటా అవుతోంది. తెలుసుకు నేందుకు ఆర్టికల్ చదవండి! ఇద్దరూ ఒకే మంటపంలో.. అగ్ని సాక్షిగా ఏడడుగులు వేశారు. అడుగులు ఒక్కసారే వేశారు కానీ మార్గాలు మాత్రం తర్వాత వేరయ్యాయి. ఒకే గదిలో ఉంటారు. కానీ గుండెల్లో దూరం ఉంటుంది.. ఖర్చులు పంచుకోరు.. ఎవరి డబ్బులు వారివే.. ఇది నిజమైన వివాహమా? లేక కేవలం ఒప్పందమా? ఇది సహజమైన మార్పా? లేక నిస్సహాయతా? భవిష్యత్తులో ఈ బంధం ఈ బంధాలు ఎలా మలుపు తిప్పుకోనున్నాయా? వివాహ వ్యవస్థ పూర్తిగా మారిపోనుందా? ప్రేమతో నిండిన బంధమా? లేక కేవలం ఓ అబ్లిగేషన్ మాత్రమేనా? ఇది కొత్త తరహా వివాహమా? లేక బంధానికి వచ్చిన కొత్త రూపమా? ఈ మార్పు సహజమా? లేక సమాజం మౌనంగా అంగీకరిస్తున్న విచిత్రమా? ఒకే మంటపం, ఒకే అగ్ని, ఒకే మంత్రాలు.. ఇద్దరూ ముడిపడిన చేతులు.. కానీ ఆ ముడికి దారం తెగిపోయేలా అనిపిస్తోంది. ఒకే గదిలో జీవనం, కానీ మనసుల మధ్య గోడలు! అంతర్లీనంగా విడిపోయిన బంధం, కేవలం కలిసి ఉన్న ఛాయలు మాత్రమే కనిపిస్తున్నాయి. పెళ్లయిన మూన్నాళ్లకే ముచ్చట తీరిపోతోంది. కలిసి బతకడం మా వల్ల కాదంటూ విడాకులు తీసుకుంటున్నారు. నవదంపతులు కూడా కోర్టు మెట్లు ఎక్కుతున్నారు. పెళ్లి పెటాకులు చేసుకుంటున్నారు. సంసారాన్ని రోడ్డుపై పడేసు కుంటున్నారు. పెళ్లంటే నూరేళ్ల పంట..అని పెద్దలు అంటుంటారు. సంప్రదాయ వివాహాల్లో కుటుంబం, గోత్రం, ఆస్తి, అంతస్తు, మంచి ఉద్యోగం అన్నీ చూసుకుని జాతకాలు కుదిరితేనే పెళ్లి చేస్తున్న జంటలు కూడా నెలల వ్యవధిలోనే అపోహలతో విడిపోయే పరిస్థితులు వస్తున్నాయి. పేరుకే భార్యభర్తలు..ఎవరి సంపాదన వారిదే. ఎవరి ఖర్చులు వారివే కలిసి ఉండడం మాత్రం ఒకే చోటు ఆలా తయారు అయ్యింది ఇప్పుడు సిట్యుయేషన్. విడాకులకు కాస్త దూరంగా ఉంటున్న దంపతులు కూడా ఎవరి దారి వారిదే అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇద్దరూ సంపాదిస్తున్నారు. కానీ ఖర్చులు మాత్రం వేర్వేరు. ఇద్దరు కలిసి ఉండేది ఒకే చోటు. అయినా మనస్సులు మాత్రం ఒకటి కాదు. ఇప్పుడు ఇదే సిట్యుయేషన్ ఉంది. ఏ బంధమైన ఎక్కువ కాలం నిలబడేది..ముఖ్యంగా భార్యభర్తల మధ్యన ప్రధానంగా ఉండాల్సింది కమ్యూనికేషన్. ఇది లేకపోవడంతోనే వారి వైవాహిక బంధం బీటలు వారుతోంది. అందుకే ఆర్థిక సమస్యలైనా, కుటుంబ వ్యవహారమైనా ఇద్దరు ఒక దగ్గర కూర్చుని మాట్లాడు కుంటే బంధంగా బలంగానే ఉంటుంది. లేదంటే బంధాన్ని శాశ్వతంగా దూరం చేసుకోవాల్సి వస్తుంది

# శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల జూన్ నెల కోటా విడుదల...

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జూన్ నెలకు సంబంధించిన వివిధ ఆర్జిత సేవా టికెట్లను విడుదల చేయనుంది. ఈ మేరకు టికెట్ల విడుదలకు సంబంధించిన తేదీలను టీటీడీ ప్రకటించింది. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల టికెట్లను మార్చి 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. ఈ సేవల లక్కీ డిప్ కోసం మార్చి 18 నుండి మార్చి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా టికెట్లు పొందిన భక్తులు మార్చి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవా టికెట్ల కోటాను మార్చి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.

# గమ్యం లేని జనసేన
# పవనిజం టు సనాతనం వయా కమ్యూనిజం

## అసలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వైఖరేంటి?




**నెల్లూరు మార్చి 17 పల్లె వెలుగు:** ఒక ద ృఢమైన సంకల్పం, ద ృఢమైన వైఖరి లేకుండా పేరుకు తగ్గట్టు ఎటుపడితే అటు గాలిలా పయనించడమేనా పవన్ కళ్యాణ్ చేసేది. తన రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలించిన అందరి నుంచి ప్రస్తుతం ఈ మాట వినిపిస్తుంది. పవనిజం అంటూ సినిమాలు, లెఫ్టిస్ట్ భావజాలంతో చెగువెరాలాంటి వారు తనకు అదర్శమూర్తులని గతంలో, పార్టీ ఆవిరావే సమయంలోనూ పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అటువంటిది పూర్తిగా లెఫ్ట్ టు రైట్‌కు తన వైఖరి మార్చడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి.

**పదకొండు ఏళ్ల జనసేన ప్రస్థానం ఏంటి?** 11వ ఆవిరావే సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీకి దిశానిర్దేశం చేసిందేంటి? అధినేత పవన్ కళ్యాణ్ సందేశంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఆవిరావే వేడుకకు భారీగా తరలివచ్చిన జనసైనికులకు నిరాశే ఎదురైందా? నాలుగు భాషలలో నాలుగేసి ముక్కలు మాట్లాడి బహుభాషా ప్రావిణ్యాన్ని కనబరిచిన పవన్ కళ్యాణ్ భవిష్యత్‌లో పార్టీ అడుగులేంటి? చేపట్టబోయే కార్యక్రమాలేంటన్నది చెప్పకపోవడం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత కూటమిలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీల ప్రస్తావన తేకపోవడం, కనీసం వాటి అమలు ఏవిధంగా ఉన్నదన్న సంగతి చెప్పకపోవడం నిరాశ పరిచింది. తాము అధికారంలో ఉన్నామనే భావంతోనే ఆవిరావే సభను జయకేతన సభగా నిర్వహించారు. కానీ పార్టీ భవిష్యత్‌ను నిర్దేశించలేక పోయారన్నది విశ్లేషకుల మాట. జాతీయ పత్రికలు కూడా పవన్ వైఖరిని ఎండగట్టాయి. సనాతన ధర్మం, జాతీయ వాదం సడన్‌గా ఎందుకు పుట్టుకొచ్చాయన్న ప్రశ్నలకు పార్టీ ఆవిరావే సభ వేదికగా పవన్ సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. చిన్నతనం నుంచి ఇంట్లో రామజపం చేసేవాడినంటూ చిన్ననాటి పరిస్థితులు, నాటి అనుభవాలు, ఇంట్లో సంగతులు పవన్ చెప్పుకొచ్చారు. చెగువెరాలాంటి వారి నుంచి కూడా తాను భిన్నత్వంలో ఏకత్వం లక్షణాన్నే చూశానని, తనది మొదటి నుంచి సనాతన ధర్మమేనని తేల్చి చెప్పారు. అయితే, గతంలో పవన్ వివిధ సందరాలేలో చెప్పుకొచ్చిన కమ్యూనిజం ఇప్పుడు ఎటు పోయింది? దానికి కారణం ఏంటనే ప్రశ్నలు ఎదురుగా బాణాలుగా దూసుకొస్తున్నాయి. ఏదైనా ఇప్పుడు పవన్ సనాతన ధర్మ సారథి, దానికే కట్టుబడతారన్నది ఆయన చెబుతున్న మాటే.

**కూటమిగానే మరో 15 ఏండ్లా?** ఏ రాజకీయ పార్టీ అయినా తాము సొంతంగా అధికారంలోకి రావాలని కోరుకుంటుంది. ప్రస్తుతం ఇంకొక పార్టీతో భాగస్వామ్యంలో ఉన్నా, పార్టీ వేదికపై మాట్లాడేటప్పుడు భవిష్యత్తులో ఒంటరిగా గెలుస్తామని, అధికారం తమదేననే దిశలోనే అధినేత ప్రసంగాలు ఉంటాయి. నిన్నటి జనసేన పిఠాపురం సభలో అలాంటిది కనిపించలేదు. ఇంకో 15, 20 ఏళ్ల పాటు వైసీపీకి అధికారం రాదని, కూటమి రాష్ట్రాన్ని ఏలుతుందని జనసేన అధినేతతో సహా పార్టీ నాయకులు చెప్పుకొచ్చారు. గత పార్టీ సభలలో కార్యకర్తల నుంచి సీఎం, సీఎం నినాదాలు మిన్నుముట్టాయి. ఈసారి ఆ నినాదాలు రాకుండా జాగ్రత్త పడ్డారు. కూటమి ధర్మాన్ని పాటించాలనుకున్నారో, అధికారంలోకి వచ్చి సంవత్సరం కూడా కాలేదనుకున్నారో కానీ, పార్టీ భవిష్యత్ ప్రణాళిక ఎక్కడా కనిపించలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం మరో దశాబ్దం పాటు రాష్ట్రాన్ని పాలించాలని అందుకు అనుగుణంగా పనిచేసుకు పోదామన్న భావనే జనసేనాని మాటలలో కనిపించింది. వైసీపీ నేతలపై విసుర్లు, చలోక్తులతో సాగిన పవన్ ప్రసంగంలో పార్టీ శ్రేణులు ఆశించిన విషయం మాత్రం ఏదో మిస్సయింది.

**కాపుల ఆశలు నెరవేరేనా? బీజేపీ డ్కెరెక్షన్‌లో జనసేన?** రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కాపు సామాజిక వర్గం ముందునుంచి ఆశ కనబరుస్తుంది. దానిని నెరవేర్చుకునేందుకు పవన్ సారథ్యంలోని జనసేనకు ఆ సామాజిక వర్గం అండగా నిలిచింది. తమ కాపు నేత పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని, అప్పుడే కాపులకు రాజ్యాధికారం వచ్చినట్టని భావించారు, భావిస్తున్నారు. అయితే, పవన్ కళ్యాణ్‌లో మాత్రం ఆ భావన కనిపించడం లేదు. తొందరపాటు ఉన్న వారిని తాను కోరుకోవడం లేదని, బలమైన మనస్తత్వం దేశభక్తి ఉన్నవారు తన వెంట నడవాలని కోరుకుంటున్నానని జనసేనాని తెగేసి చెప్పారు. జాతీయ స్థాయిలో పనిచేసే విధంగా నాయకులను తీర్చిదిద్దుతానని చెప్పుకొచ్చారు. అంటే, పవన్ దేశభక్తి భావజాలం ఎటుదారితీస్తుందన్న అనుమానం కలుగుతోంది. బిజెపి జెండా మోయకున్నా కమలం ఎజెండాను జనసేనాని అమలు చేస్తున్నారు. అదే భావాలతో ముందుకెళ్తున్నారు. దక్షిణాదికి బీజేపీ కీలక ప్రతినిధిగా పవన్ కళ్యాణ్ మారతారనే వాదన బలంగా వినిపిస్తోంది. అందుకు తగ్గట్టే తమిళనాడులో డిఎంకె వ్యతిరేకిస్తున్న త్రిభాషా సూత్రాన్ని సమర్థిస్తూ, ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. దేశంలో అందరూ అన్ని భాషలు నేర్చుకోవాలని సూచించారు. వెంటనే పవన్ వ్యాఖ్యలకు సినీనటుడు ప్రకాష్ రాజ్ తనదైన శైలిలో జవాబిచ్చారు. మాత ృభాషపై తమిళులకు అభిమానం ఉండటం తప్పా అంటూ ప్రశ్నించారు. ఎంఐఎం పార్టీని, గోద్రా వంటి గత సంఘటనలను కూడా ప్రస్తావించిన పవన్ తనలోని హిందుత్వ భావజాలం ప్రదర్శిస్తూనే, కమలం హిడెన్ ఎజెండాను అమలు చేస్తున్నారా అనిపించింది.

**దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యంపై వైఖరి మారిందా?** దక్షిణాదిపై ఉత్తరాది పెత్తనం కొనసాగుతోందా? తమిళనాడు హిందీ విషయంలో చేస్తున్న పోరాటం, డిలిమిటేషన్ పేరిట దక్షిణాది రాష్ట్రాలలో ఎంపీ సీట్ల సంఖ్యను తగ్గిస్తున్నారన్న వాదన రోజురోజుకు బలపడుతోంది. ఈ సమయంలో పిఠాపురం వేదికగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. గతంలో దక్షిణాదిపై ఉత్తరాది పెత్తనం కొనసాగుతోందంటూ జనసేనాని చేసిన ఘాటు వ్యాఖ్యలు, హెచ్చరికలు ఇప్పుడు అందరూ గుర్తుకు తెచ్చుకుంటున్నారు.

ఉత్తరాదికి చెందిన ఐఏఎస్ ఆఫీసర్‌ను టీటీడీ ఈవోగా చేసి తెలుగు ఐఏఎస్‌లను అవమానపరిచారంటూ ఆగ్రహంతో ఊగిపోయిన పవన్, అప్పట్లో ఉత్తరాది ఆధిపత్యంపై పోరాటం చేస్తామని ప్రకటించారు. మరి ఇప్పుడు ఉత్తరాది, దక్షిణాది అంతర్యం ఏమిటని, దేశమంతా ఒకటేనని చెప్పడం, మాటలతో ఊగిపోవడం చూస్తుంటే జనసేనకి ఒక సిద్ధాంతం



ఉందా. ఊసరవెల్లిలా తన అభిప్రాయాలను పవన్ మార్చేసుకుంటుంటే పార్టీ పరిస్థితి భవిష్యత్ ఏంటన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. 2009లో జనసేనను స్థాపించినప్పటి పవన్ కళ్యాణ్, నాటి భావజాలం 2014 ఎన్నికల నాటికి మారిపోయాయి. 2019 ఎన్నికల్లో మరోమలుపు తిరిగి కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకున్నారు. ఒంటరి పోరుతో దిమ్మతిరిగిన ఆ ఫలితాలతో మళ్లీ తన వైఖరిలో మార్పు తెచ్చుకున్నారు. వామపక్ష భావజాలం నుంచి పూర్తిగా బిజెపి భావజాలంలోకి మారిపోయి ఆ పార్టీతో పొత్తన్నారు. ప్రస్తుతం కూటమితో పార్టీకి అధికారం కూడా తోడైనా, జనసేన పార్టీని అధినేత పవన్ ఎటు తీసుకెళ్తున్నారు. పార్టీ సిద్ధాంతాలేమిటనే ప్రశ్నలకు పవనే జవాబు చెప్పాలి. లేకుంటే ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా తన వైఖరి మార్చుకున్నానని అయినా స్పష్టంచేయాలి

**పిఠాపురంలో గెలుపు ఎవరివల్ల..?** పిఠాపురాన్ని పవన్ కళ్యాణ్ తన అడ్డాగా మార్చుకున్నారు. చంద్రబాబుకు కుప్పం, జగన్‌కు పులివెందులలా ఇప్పుడు పిఠాపురం పవన్ సొంతం, ఇదీ ఇప్పుడు జనసైనికుల మాట. జనసేన ఆవిరావే సభలో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపుపై ఆ పార్టీ నేత పవన్ సోదరుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. పవన్ కళ్యాణ్‌ను పిఠాపురం ప్రజలే గెలిపించుకున్నారని, ఎవరైనా పవన్‌ను తామే గెలిపించామని చెప్పుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇవన్నీ పరోక్షంగా తెలుగుదేశం పిఠాపురం సీనియర్ నేత వర్మను ఉద్దేశించి చేసినవని అందరూ టక్కున చెబుతున్నారు మరి గతంలో తన గెలుపులో వర్మ పాత్ర ఎనలేనిదంటూ పవన్ కళ్యాణ్ ఎందుకు సన్మానించారని వర్మ మద్దతుదారులు ప్రశ్నిస్తున్నారు. పవన్ కోసం పొత్తు ధర్మం పాటించి వర్మ తన సీటును త్యాగం చేసిన విషయాన్ని ప్రత్యర్థులు గుర్తుచేస్తున్నారు. కూటమి వల్లే పవన్ గెలిచారన్నది నిజం. పవన్ చెప్పినట్టుగానే కూటమి కట్టడం ద్వారా జనసేన బలపడటం, తెలుగుదేశం పార్టీని బతికించడం కూడా నిజం. ఏదిఏమైనా జనసేన భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది. దిశానిర్దేశం చేయకుండా పార్టీ ఆవిరావే సభ ముగించడం మాత్రం లోటును మిగిలిస్తోంది. అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది....



## రచ్చ రచ్చ గా మారిన అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



**అనంతపురం (అర్బన్ )మార్చ్ 17 పల్లె వెలుగు** అనంతపురం నగరం మునిసిపల్ కార్యక్రమం లో జరిగిన కౌన్సిల్ సమావేశం లో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ ల మధ్య మాటల యుద్ధం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం లో అనంతపురం నాగరాన్ని సర్వనాశనం చేసారని నిధులు స్వాహా చేసారని టీడీపీ కౌన్సిలర్స్ ఆరోపించారు. 9నెలలు కాలం లో అభివ ృద్ధి చేస్తామని ఉన్నారు. దీంతో పార్టీల మధ్య గట్టి సంఘర్షణ జరిగింది.

## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను నిరసిస్తూ కర్నూలు జిల్లా కోడుమూరులో అర్థనగ్న ప్రదర్శన




రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను నిరసిస్తూ కర్నూలు జిల్లా కోడుమూరులో అర్థనగ్న ప్రదర్శన విజయ భాస్కర్ రెడ్డి సర్కిల్ నందుఈ ప్రదర్శనలో జిల్లా అధ్యక్షులు శ్రీరాములు అధ్యక్షత వహించారు ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర అధ్యక్షులు బుగిడే మాధవ్ స్వామి మాట్లాడుతూ చేనేత కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది కనీసం చేనేత కార్మికు లకు రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు అడిగాం కేవలం 115 కోట్లు కేటాయించి చేనేత కార్మికుల పట్ల పూర్తి నెర్వేదం చేశారు మరి సంవత్సరానికి 24 వేల రూపాయలు జగన్ ప్రభుత్వం కంటే మిన్నగా బడ్జెట్ కేటాయిస్తామని చేనేత కార్మికులను ఆదుకుంటామని యార్న్ సబ్జెక్ట బుక్కు లు ఇస్తామని నెలకు 2000 రూపాయలు చొప్పున మరి అదే విధంగా విద్యుత్ 200 యూనిట్లు ఉచితంగా ఇస్తామని సొసైటీలకు ఎలక్షన్లు జరుపుతామని ఇంతవరకు ఆ విషయమే చెప్పడం లేదు . స్థలం ఉన్న చేనేత కార్మికులకు ఇంటి నిర్మాణం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం వర్క్ షెడ్ ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని. బ్యాంకులో చేనేత కార్మికులకు ఐదు లక్షల లో ను ఇవ్వాలని సబ్సిడీలతో ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం 9 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఏ విధమైన సంక్షేమ పథకాలు ప్రభుత్వము అందిం చడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. ఏం లోకనాథ్. ఏ రాజు. బామర్ది విజయ్ బోయ విజయ్ మధు తదితరులు పాల్గొన్నారు డి వలి. ఎస్ రాము . జై జగన్నాథ్.

## దామోదరం సంజీవయ్య వర్ధంతి తదితర కార్యక్రమాల నిర్వహణ కోసం కమిటీల ఏర్పాటు.



మే 7వ తేదీ నిర్వహించే శ్రీ దామోదరం సంజీవయ్య వర్ధంతి, సంజీవయ్య మెమోరియల్ అవార్డుల ప్రధానోత్సవం గురించి దామోదరం సంజీవయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లోని చెన్నకేశవ స్వామి కళ్యాణమంటపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడమైనది. ఈ సందరరేగా ట్రస్ట్ చైర్మన్ దామోదరం రాధాక ృష?మూర్తి మాట్లాడుతూ మే ఏడవ తేది జరిగే కార్యక్రమాల నిర్వహణ, నిధుల సమీకరణ విషయమై అందరినీ సంప్రదించి, అందరి సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. దామోదరం సంజీవయ్య మెమోరియల్ అవార్డులను ప్రధానం చేయడం కోసం రచయితలను, కళాకారులను ఎంపిక చేసే బాధ్యతను బహుజన నాయకులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ దాసరి రామశేసయ్య గారు చైర్మన్ గా కమిటీని, నిధుల సమీకరణ కోసం బహుజన సంఘాలలో వివిధ రూపాలలో పనిచేసిన నరసింహమూర్తి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోజస్, వరప్రసాద్, దామోదర్, నజీర్ అహ్మద్, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి ఎన్ సుంకన్న, రచయిత పెరికల రంగస్వామి, గోవర్ధన్, మల్లికార్జున్, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అటానమస్ కళాశాలకు కావలసిన అర్హతలు ఎక్కడ

### శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు అటానమస్ గుర్తింపు రద్దు చేయాలి...



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 17** గ్రీవెన్స్ నందు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ గారికి ఆర్ ఎస్ ఓ ఫిర్యాదు.... స్థానిక కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయం లోని గ్రీవెన్స్ నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని గీతాశ్రమం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఒక ఆశ్రమంలో కళాశాల ఏర్పాటు చేసుకొని సంవత్సరాలు గడిచిపోయిన కూడా ఎటువంటి ఓన్ బిల్డింగ్ లేకుండా విద్యార్థులకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా పార్కింగ్ ప్లేస్ కానీ ప్లే గ్రౌండ్ కానీ ఫైర్ సేఫ్టీ వసతులు కానీ లేకుండా నడుపుతున్నటువంటి కళాశాలకు నాక్ అధికారులు %దీ%ంంగ్రేడ్ ఇవ్వడం అధికారుల నిర్లక్ష్యమేనని అదేవిధంగా అటానమస్ ఇవ్వడం కూడా అండర్ గ్రాడ్యుయేషన్ కౌన్సిలింగ్ అధికారులు కూడా ఎక్కడో లాలూచీలు పడ్డారని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది, వారు విమర్శించారు, తక్షణమే ఎటువంటి ఓన్ బిల్డింగ్ లేకుండా ఒక ఆశ్రమంలో కళాశాల నడుపుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న కళాశాలకు అటానమస్ ఇవ్వడం విషయంపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హతలు లేనియెడల కళాశాలకు అటానమస్ గుర్తింపు రద్దు చేయాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తున్నాం....

## భూగర్భజలాల పెంపుదలలో ఐటీసీ ప్రముఖ పాత్ర.

### చెక్ డ్యామ్ లు,కుంటలు, కాలువలతో మెట్ట రైతులకు మేలు చేకూరింది. ఐటీసీ సంస్థకు మెట్ట ప్రాంత రైతులు రుణపడి ఉంటారు.



**మద్రిపాడు మార్చి 17పల్లె వెలుగు** : మెట్ట ప్రాంతమైన మద్రిపాడు మండలంలో మెట్ట పైరులైన పొగాకు, మినుము, కంది లాంటి వర్షాధార పంటలను సాగుచేసుకొని జీవిస్తున్న రైతులకు ఐటీసీ సంస్థ వెలుగులు నింపిందనే చెప్పుకోవచ్చు. అందుకు ఉదాహరణ గా పల్లెలలోని పొలాల పరిసర ప్రాంతాలలో చెక్ డ్యామ్ లైతేనేమి.. నీటి నిల్వ కుంటలు ఏర్పాటుచేసి వర్షాకాలం పడ్డ ప్రతి చినుకుని దోసిట్లో నింపినట్లుగా చెక్ డ్యాములు,నీటి కుంటలలో నిల్వచేసి తద్వారా ఆ నీటిని మెట్ట ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని ఐటీసీకి మెట్ట ప్రాంత రైతులు అన్నివేళలా రుణపడి ఉంటారని సోమవారం నాడు ఖాదర్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐటీసీ ఏర్పాటు చేసిన సమావేశం లో తెలిపారు. ఈ సమావేశంలో ఐటీసీ ఇంపాక్ట్ సిబ్బంది అగ్నివేష్, పీసీ ధనుంజయ్,టీడీపీ నాయకులు అన్నవరపు నారాయణ రెడ్డి,సర్పంచ్ అన్నవరపు క ృషా? రెడ్డి,సెర్ప్ సిబ్బంది రాజశేఖరరెడ్డి,ధనుంజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి : సిపిఎం

**కొత్తపల్లి:పల్లె వెలుగు** అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి 5 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు చిన్నగుమ్మడాపురం సిపిఎంశాఖ కార్యదర్శి ఎం జ్ఞాన సూర్యుడు డిమాండ్ చేశారు సోమవారం నాడు సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చిన్న గుమ్మడాపురం గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ చిన్నగుమడాపురం గ్రామం శ్రీశైలం ప్రాజెక్టులో ముంపులకు గురైన తర్వాత పునర్నిర్మించడం జరిగింది 110 కుటుంబాలు 450 జనాభా కలిగిన ఈ గ్రామంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదు ఉన్న స్థలాలలోనే ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురం ఉంటూ జీవిస్తున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ అమలు కాలేదు భర్త చనిపోయిన మహిళలు పెన్షన్ల కొరకు ఎదురు చూస్తున్నారు కొత్తగా పెళ్లి లై కుటుంబం నుంచి వేరుపడిన చాలామందికి రేషన్ కార్డులు లేవు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాకాలంలో మురుగునీటిలో మగ్గిపోతున్నారని దోమలతో రోగాలబారిన పడిప్రతి సంవత్సరం నరకయాతన అనుభవిస్తున్నారు ఆర్ అండ్ బి రోడ్డు నుండి చిన్న గుమ్మడంపురం గ్రామంలోకి రావడానికి ఉన్న రోడ్డుని చెడగొట్టి మెటల్ పరిచి అసంపూర్తిగా వదిలేశారని దీనిపైన అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ చిన్న గుమ్మడాపురంలోనే స్థానికంగా మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేసి 5 లక్షల రూపాయలతో పక్కా గ ృహాలు మంజూరు చేయాలని అర్హులైన వ ృద్ధులు వితంతువులు వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి రోడ్డు నుండి చిన్న గుమ్మడాపురం వరకు వచ్చే ఎనిమిది వందల మీటర్ల అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సంసోను అబ్రహం రాజు లలితమ్మ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలి :ఏ ఐ.వై.యఫ్

**అనంతపురం (అర్బన్ ) మార్చ్ 17పల్లె వెలుగు**

నిరుద్యోగ భ ృతిని వెంటనే ఇవ్వాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రెష్, జిల్లా కార్యదర్శి, దేవ ధనుంజయ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. 'మా సమస్యలు కూటమి పట్టవా,' అంటూ ధ్వజం మెత్తారు. మా సమస్యలు పరిష్కరించకపోతే ధర్నాలు,రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.



# సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదు



## రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు**....సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 10, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 15, డిఎస్ఓకు సంబంధించి 3, ఎడి సర్వే కు సంబంధించి 2, డీఆర్డిఎ పిడి కు సంబంధించి 2, జిల్లా పరిషత్ సీఈఓ, డిఎంహెచ్ఓ, డి పి ఓ, గిరిజన సంక్షేమ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,, జిల్లా రిజిస్ట్రార్, హౌసింగ్ పిడి లకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రెవెన్యూ శాఖ లో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, పరిష్కారంపై శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకూడదని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు..ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, వేగంగా పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.... రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారం పూర్తి కావాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు..రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు సంబంధించి కృష?గిరి తహసిల్దార్ వద్ద 43, కర్నూలు ఆర్డీఓ వద్ద 37, పత్తికొండ ఆర్డిఓ వద్ద 12, మద్దికెర తహసిల్దార్ వద్ద 11, ఓర్వకల్లు తహసిల్దార్ వద్ద 9 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, అలాగే మిగిలిన మండలాల్లో కూడా సింగిల్ డిజిట్ లో పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు... సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

సచివాలయాల ద్వారా నిర్వహించే పనులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు..మండల స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్లి, ఆధార్ వెరిఫికేషన్ తదితర కార్యక్రమాలకు సంబంధించి ఆయా మండలాల్లో, సెక్రటేరియట్ వారీగా పెండింగ్ లో ఉన్న వివరాలపై సమీక్షించి సాయంత్రం లోపు నివేదిక అందచేయాలని ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్



లను ఆదేశించారు... ఆధార్ వెరిఫికేషన్ కు సంబంధించి 3 వేల 700 పెండింగ్ లో ఉన్నాయని, ఏ సెక్రటేరియట్ నుండి పెండింగ్ ఉన్నాయో చూసి, వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, తుగ్గలి, సి. బెళగల్, హొళగుంద మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయన్నారు.. ఈ అంశాలపై 90 రోజుల నుండి సమీక్ష నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ కొన్ని మండలాలు వెనుకబడి ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..సచివాలయం వారీగా సమీక్షించి, మూడు నెలల్లో పురోగతి చూపకపోతే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు... మండల స్పెషల్ ఆఫీసర్ లు తరచు మండలాలకు వెళ్లి, సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో, డీపీఓ కూడా ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విధులపట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తున్న జమ్మలమడుగు ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పై చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్.

**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 17**

జమ్మలమడుగు ఉప సాంఘిక సంక్షేమశాఖ అధికారి (ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ) స్థానికంగా ఉండకుండా, విధులకు సక్రమంగా హాజరు కాకుండా హాస్టల్స్ పై పర్యవేక్షణ చేయకుండా అక్రమాలకు పాల్పడుతున్న ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని %ఙ్ఖీ×% జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం విధులు సక్రమంగా నిర్వహించని ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పై చర్యలు తీసుకోవాలని కడప కలెక్టరెట్ లోని గ ప్రజా సమస్యల పరిష్కార వేదికల లో జాయింట్ కలెక్టర్ కలెక్టర్ అదితీసింగ్ గారికి పిర్యాదు చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ.... జమ్మలమడుగు లోని ఎస్సి కాలేజి హాస్టల్ నందు డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో హాస్టల్ వార్డెన్, వర్కర్ పై చర్యలు తీసుకొని విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ స్థానికంగా ఉండకుండా పులివెందుల లో వుంటూ హాస్టల్స్ లలో పర్యటించకుండా నెల నెల మాముళ్ళు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతూ పరోక్షంగా విద్యార్థి మృతికి కారణమయ్యారని వారు ఆరోపించారు. విధులపట్ల ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతున్నా జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ విధులకు హాజరవుతున్నారో లేదో అర్థం కావడం లేదన్నారు. గతంలో అదే హాస్టల్ లో ఇద్దరు విద్యార్థినిలు ఆత్మహత్యయత్నం



చేసుకున్న తరువాత కూడా హాస్టల్స్ పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని వారు హెచ్చరించారు.

# వివేక హత్యకేసులో సాక్షులను హత్యలు చేయిస్తూ, అవినాష్రెడ్డిని కాపాడుతున్న జగన్

## సోమిశెట్టి ఆరోపణ



**కర్నూలు పల్లె వెలుగు**...రాష్ట్రంలో వై.యస్. జగన్మోహన్రెడ్డి చెప్పని అబద్దం చెప్పి, బూటకపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత చేయని అలాదేశం లేదని, ప్రజలను 5 సంవత్సరాలు ఎన్నో ఇబ్బందుల పాలు చేయడమేకాక పాటత బాబాయి వివేకానందరెడ్డిని పాత్యాచేయించడం, తల్లివి, చిల్లిని వెలగొట్టి పై కేసులు పెట్టించడం వంది రునాగతాలకు పాల్పడనని బాలశ వివేకానందరెడ్డి హత్యకు సంభందించి అవినాష్ రెడ్డిని కాపాడేందుక ఇగన్ పాత్రలను మట్టుబెట్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు.ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయం నుండి పుత్రికల వారితో మాట్లాడుతూ తను పాలించిన 6 సంవత్సరాల కాలంలో అవినాసరెడ్డిని రక్షించారనీ, వివేశానందరెడ్డి హత్యలో ఆరోపణలున్న బొములను వెసుకొని వస్తున్న జగన్ రెడ్డి తన మిజస్వరూపం బయటపడుతుందేమోననే భయంతో సాక్షులను ఒక్కొక్కరిని మట్టుబెట్టేస్తున్నారనీ విమర్శించారు. అవినాష్ రెడ్డిని ఆరెద్దుకాకుండా ఎందుకు జగన్ అడ్డుపడుతున్నారని పిలచేశారు. సొంత జాజాయిని హత్య జరిగితే ఈ ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్నప్పుడు వారిని వెండుగు ఆరెస్టు దేంబంచలేకపోయారని, తన హస్తమన్నందువల్లనే జగన్ అలా వారికి రక్షణగా నిలిచారని తెలియజేశాడు. జగన్ ప్రవర్తనను వింటున్న భారత దేశ ప్రజలు గతంలో ఆంధ్రరాష్ట్రం అలాంటి వారి చేతుల్లో పడిందా అని హేలన దేశావని తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై పోలీస్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలి. చిత్తూరు జిల్లాకు చెందిన మరొక నాయకుడు పెద్దిరెడ్డి కానుచంద్రారెడ్డి అధికారమున్నన్ని రోజులు అటవీ భూములను కబ్జాచేసి కోట్లు గడించారనీ, అడ్డువచ్చిన తెలుగుదేశంపార్టీ వారిని హత్యలు చేయిస్తున్నారనీ, ఇటీవల తెలుగుదేశంపార్టీ కార్యకర్తను కిరాతకంగా హత్య చేయించారనీ, ఇలాంటి వారికి పోలీసులు చట్టం ఎందుకు నృపేక్షిస్తుందో అర్థం కావడం లేదనీ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరుపై పోలీస్ కేసు నమోదు వేయించి అరెస్టు చేయాలనీ డిమాండ్ చేస్తున్నా గతంలో పెద్దిరెడ్డి మంత్రిగా కొనసాగించిన భూక్యులు ఎక్కడ బయటపడతాయోననీ వికార్డులను తగులబెట్టించిన గునుడనీ అందుకే ప్రజలు తిరుగున్నారని. కొండకు చెప్పుకోలేకపోయారని గుర్తుచేశారు.

# ఇల్లు లేని నిరుపేదల స్థలాన్ని కేటాయించాలి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . పల్లె వెలుగు** :నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని నంద్యాల సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అన్నారు.నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లో ఇంటి స్థలాల అర్జీదారుల సమావేశం శాఖ కార్యదర్శి హుస్సేన్సా అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ హాజరైనారు.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం గ్రామాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలో ఇల్లు లేని వారు అనేకమంది ఉన్నారు.త్వరగా వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లా నిర్మాణానికి ఐదు లక్షల హౌసింగ్ లోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం నందమూరి నగర్ లో ఇంటి స్థలాల అర్జీదారుల నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ ఇంటి స్థలాల అర్జీదారు లు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణం నడుమ పదవ తరగతి పరీక్షలు..

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన చేసిన స్థానిక అధికారులు



**మర్రిపాడు మార్చి 17 పల్లె వెలుగు** : సోమవారం నాడు మర్రిపాడు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాల లో ప్రశాంత వాతావరణం నడుమ పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ రెండు పరీక్ష కేంద్రాలను స్థానిక అధికారులైన తహసీల్దార్ అనీల్ కుమార్ యాదవ్, సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ ధనలక్ష్మి, మండల వైద్యాధికారి గోపీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ 2024- 25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు తగు సమయానికి వచ్చి ఎటువంటి మౌలిక వసతులకు ఇబ్బంది పడకుండా పరీక్షలు వ్రాసి ఉత్తమ ఫలితాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# స్వచ్ఛతపై నగర ప్రజలు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు విజ్ఞప్తి



**కర్నూలు పల్లె వెలుగు**..... కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో స్వఛతే పనులకు సంబంధించి పది ప్రశ్నలకు ప్రజలు తమ అమూల్యమైన జవాబులు ఇవ్వగలరని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి ఏటా నగరాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య స్థితిగతులపై కేంద్ర ప్రభు త్వం మదింపు జరిపి ర్యాంకులు ప్రకటిస్తుందని, కర్నూలు నగరం ప్రారంభంలో 221వ ర్యాంకులో ఉండగా, ప్రజలందరి భాగస్వామ్యంతో పురోగతి సాధించుకుంటూ, గత సంవ త్సరానికి 32వ ర్యాంకుకు చేరుకున్నదని పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది సింగిల్ డిజిట్ ర్యాంకు సాధించాలనే సంకల్పానికి నగరంలోని ప్రతి పౌరుడి సహకారం అవసరం ఉంద న్నారు. ఇందు కోసం స్వచ్ఛ సర్వేక్షన్ వెబ్‌సైట్ ను ఓపెన్ చేసి పారిశుద్ధ్యానికి సంబం ధిం చిన పది ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలరని కోరారు. కర్నూలు నగరాన్ని జాతీయ స్థాయి లో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ ఫిడ్‌బ్యాక్ నమోదు చేయాలని కమిషనర్ కోరారు.

# భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజీలు రాకుండా చూడాలి.

## సకాలంలో పన్నులు వసూలు చేయండి.

## కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 17 పల్లె వెలుగు** నగరంలో ఎక్కడా భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజీలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని 35 వ వార్డులో డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష?, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు, అనంతరం కార్యాలయంలో అధికారులతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో భూగర్భ డ్రైనేజీ కాలువల లేకేజీల పై పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని అన్నారు. వీటిని అరికట్టేందుకు తగు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా అస్థిపన్నులు, నీటి పన్నులు తదితర పన్నులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి సకాలంలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపి మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరిక ృష?, మేనేజర్ హాసిమ్, సర్వేయర్ కోటేశ్వర రావు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో బంగారు ఆభరణాల దొంగతనం



**గుత్తి (అనంతపురం జిల్లా ) మార్చ్ 17 పల్లె వెలుగు** గుత్తి ఆర్టీసీ బస్టాండ్ లో శ్రావణి అనే మహిళ ల కు చెందిన (పది )తులాల బంగారు అభరణాలు ఆదివారం రాత్రికి దొంగతనానికి గురయ్యాయి. సోమవారం ఈ సంఘటనపై బాధితురాలు శ్రావణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బస్టాండ్ లోని సీసీ ఫుటేజ్ ని పరిశీలించారు. ద్రావిడ తన భర్త మధు మోహన్ తో కలిసి యాడికి లో జరుగుతున్న చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లి వస్తుండగా జరిగినట్లు పోలీసులకు ఆమె వివరించారు.

# కిమ్స్ సవేరా హాస్పిటల్ ను సీజ్ చేయాలి

## సీ పీ ఐ నాయకులు శ్రీరాములు



**అనంతపురం ( అర్బన్ ) మార్చ్ 17పల్లె వెలుగు** కిమ్స్ సవేరా (సావేరా) హాస్పిటల్ మేనేజ్మెంట్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సీ పీ ఐ నాయకులు శ్రీరాములు ఆరోపించారు. శ్రీరాములు నాయకత్వంలో కలెక్టర్ వారి కార్యాలయం ఎదురు గా ధర్నా జరిగింది. అనంతపురం నగరంలో కిమ్స్ హాస్పిటల్ కు ఆరోగ్యశ్రీ ఉంది,కానీ రోగులతో డబ్బులు వసూలు చేస్తున్నారని. వారు ఆరోపించారు. విషయంలో జిల్లా కలెక్టరేట్లో వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. కిమ్స సవేరా హాస్పిటల్ ను తెలిపారు.

# పరీక్షా కేంద్రాల వద్ద చేరుకున్న10వ తరగతి విద్యార్థులు




**అనంతపురం (అర్బన్) మార్చ్ 17పల్లె వెలుగు** అనంతపురం జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. నేపథ్యంలో కేంద్రాల వద్ద అరగంట ముందు గానే హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన నోటీస్ బోర్డులో తమ రోల్ నెంబర్లను సరి చూసుకున్నా అనంతరం పరీక్షా కేంద్రములోకి వెళ్లారు. పరీక్షా కేంద్రాల వద్ద తమ పిల్లలను తల్లిదండ్రులు వదిలి ఎగ్జామ్ బాగా రాయాలని ధైర్యం చెప్పారు.

# ప్రాధాన్యత క్రమంలో వసతుల కల్పన

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 12 అర్జీలు





**కర్నూలుపల్లె వెలుగు**......నగరంలో వివిధ కాలనీల్లో మౌలిక వసతులను ప్రాధాన్యత క్రమంలో కల్పిస్తామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 12 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివీ కృష? మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు క్రిస్టోఫర్, వాజిద్, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు సేకరించండి





**-రీ ఓపెన్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి**
**-పిజిఆర్ఎస్ కు 209 దరఖాస్తులు**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . పల్లె వెలుగు.:ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు స్వీకరించిన 30,058 దరఖాస్తులకు గాను 27,854 ఫిర్యాదులను పరిష్కరించామని ఇందుకు సంబంధించి సంబంధిత అర్జీదారుల నుండి అభిప్రాయాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇప్పటివరకు పరిష్కరించిన 27,854 ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న 2,157 దరఖాస్తులను కూడా ప్రత్యేక ద ృష్టి సారించి నిరీ?త కాల పరిమితిలోపు నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వే వివరాలు సేకరించాలన్నారు పెండింగ్లో ఉన్న 5,444 మంది మిస్సింగ్ సిటిజన్ డేటా, 195 మంది ఎంప్లాయిస్ డేటా, 14,141 హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ డేటా, నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, డోన్ పట్టణ ప్రాంతాల లోని ఎంఎస్ఎంఈ, పి4 తదితర పెండింగ్ సర్వేలన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లు, డిఎల్డిఓలు, ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించిన ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుదారులు సంత ృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

## అభివృద్ధి సంస్థల కోసం ప్రభుత్వ స్థలాలను అన్వేషించండి




**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 17. పల్లె వెలుగు.
):జిల్లాలోని అభివ ృద్ధి సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ముందు వివిధ అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ రాముసాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కులు, కుసుమ్ కార్యక్రమం క్రింద విద్యుత్ సబ్ స్టేషన్లు, రిలయన్స్ సంస్థ వారిచే కంప్రెస్డ్ బయో గ్లాస్ ప్లాంట్లు, స్టార్ హోటళ్లు, ఐటిఐ సంస్థల ఏర్పాటుకు డివిజన్ల పరిధిలో ప్రభుత్వ స్థలాలను అన్వేషించాలని సూచించారు. విద్యుత్ సబ్ స్టేషన్ లకు 5 నుండి 10 ఎకరాలు, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు 50 నుండి 100 ఎకరాలను స్థలాలను గుర్తించాలన్నారు. నంద్యాల జిల్లాలో రెండు స్టార్ హోటల్స్ రానున్నాయని...రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖలకు చెందిన భూములను గుర్తించాలన్నారు. స్టార్ హోటల్ నిర్మాణానికి 2 నుండి 3 ఎకరాల భూమిని గుర్తించాలన్నారు. జాతీయ రహదారి శివారు ప్రాంతాలు, లేక్ వ్యూ, హిల్ వ్యూలతో కూడిన భూములను పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ ను సూచించారు. నంద్యాల పట్టణంలో స్టార్ హోటల్ ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని నంద్యాల ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే కంప్రెస్డ్ బయో గ్యాస్ ఏర్పాటుకు స్థలాలను పరిశీలించాలన్నారు. ఇందుకోసం రిలయన్స్ కంపెనీ బ ృందాలు జిల్లాకు వచ్చి స్థల పరిశీలన అంశంపై నంద్యాల ఆర్డీఓను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐటిఐ కళాశాల ఏర్పాటు కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించేలా స్థలాలను అన్వేషించాలన్నారు.



## ఎమర్జెన్సీ విభాగంలో తనిఖీ సమయంలో విధి నిర్వహణ లేని అసిస్టెంట్ ప్రొఫెసర్లపై అగ్రహం వ్యక్తం





**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు ఒపి విభాగాల ఆకస్మిక తనిఖీ ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**

కర్నూలు పల్లె వెలుగు....కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు ఒపి విభాగాలలైన క్యాజువాలిటీ, సైకియాట్రి, డెంటల్, మెడికల్ ఒపి, సర్జికల్,డెర్మటాలజీ, ఇఎన్టి, తదితర ఒపి విభాగాలకు ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు.ఎమర్జెన్సీ విభాగంలో తనిఖీ సమయంలో విధి నిర్వహణ లేని అసిస్టెంట్ ప్రొఫెసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ మరియు జనరల్ సర్జరీ, విభాగపు అసిస్టెంట్, ప్రొఫెసర్ మెమో ఇష్యూ చేసినట్లు తెలిపారు.ఎమర్జెన్సీ విభాగాలకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశించినట్లు తెలిపారు.ఆస్పత్రి పలు ఓపి విభాగాలలో ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ పనితీరు గురించి ఆరా తీశారు అనంతరం ఈ హాస్పిటల్ ఎంట్రీస్ ప్రాపర్ గా అయ్యేటట్లు చూసుకొని ఇంప్లిమెంటేషన్ పకడ్బందీగా అమలు అయ్యేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్ ఓ డి లకు ఆదేశించినట్లు తెలిపారు.ఆసుపత్రి ఆవరణ లోని పేషంట్ల రద్దీ ద ృష్ట్యా అదనంగా మరొక ఒక ఓపి కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 115 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

కర్నూలు పల్లె వెలుగు.... కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 115 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కర్నూలు పుడ్ కార్పోరేషన్ లో కంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన కేసులో కర్నూలు కు చెందిన జహీర్ భాషా, అయేషా భాను, జాకీర్ భాషాలు అరెస్టు అయి , కండిషన్ బెయిల్ పై విడుదలయ్యారు. నిందితులను విచారణ చేసి , దర్యాప్తులు పకడ్బందీగా చేసి , బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు, వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సిద్దయ్య ఫిర్యాదు చేశారు.



2) మేము వ ృద్దులం. నాకు తెలియకుండా నా కుమారుడు పెద్ద మద్ది లేటి, మనవడు మధు కలిసి నా పొలాన్ని వారి పేరు మీద ఆన్ లైన్ అడంగల్ చేసుకున్నారని, పొలం తప్ప వేరే జీవనాధారం లేదని న్యాయం చేయాలని కోడుమూరు మండలం, ప్యాలకుర్తి గ్రామానికి చెందిన కె. ఎంకన్న ఫిర్యాదు చేశారు.

3) డిఆర్ డిఎ వెలుగు డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్న వెంకటరత్నం సిసి గారు స్కీముల పేరు చెప్పి ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి , డబ్బులు తీసుకొని మోసం చేశారని హాలహార్వికి చెందిన శీలం నాగమ్మ ఫిర్యాదు చేశారు.

4) అదనపు కట్నం తీసుకురావాలని అత్త, మామ, బావలు వేధిస్తున్నారని పత్తికొండ పట్టణం కు చెందిన వి . రమా దేవి ఫిర్యాదు చేశారు.

5) మా అన్న అనిల్ కుమార్ నా ప్రమేయం లేకుండా పెద్దల ఆస్థి ని తప్పుడు ధ ృవపత్రాలు స ృష్టించి , పెంచికల పాడు దగ్గర ఉన్న స్థలాన్ని రాజశేఖర్ కు రిజిస్ట్రేషన్ చేశారని, సహకరించిన ఉద్యోగుల పై కూడా చర్యలు తీసుకోవాలని కర్నూలు, విఠల్ నగర్ కు చెందిన రేణుక ఫిర్యాదు చేశారు.

6) పిల్లల చదువుకోసం చీటిలు వేసి దాచుకున్న డబ్బులను ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న జోహారాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, ఇందిరమ్మగ ృహాలకు చెందిన చాకలి రామచంద్రుడు ఫిర్యాదు చేశారు.

7) మాదేవి కుటుంబ సభ్యులు డ్రైనేజీ కాలువలో నీటిని పోయకూడదని కాల్వలో మట్టి , రాళ్ళు వేసి ఇంటి దగ్గర గొడవ చేశారని , పొలంకి వెళ్ళేటప్పుడు దారి లేదని దాడి చేస్తున్నారని క్రిష? గిరి మండలం, కటారికొండ గ్రామానికి చెందిన సరోజ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

## పొలం వద్ద రైతన్న మృత్యువాత

**-పంటకు కావలి వెల్లి కన్నుమూత**
**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ కేశవ**
**-పోస్టుమార్టం నిమిత్తం మృతదేహం తరలింపు**





కొత్తపల్లి :పల్లె వెలుగు.) తాను సాగుచేసుకొన్న పొలం వద్దనే ఓ రైతు మ ృత్యువాత పడిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే కొత్తపల్లి గ్రామానికి చెందిన చాకలి మధు(38) 6 ఎకరాలను కౌలుకు తీసుకొని 3 ఎకరాల్లో వేరుశనగ, 3 ఎకరాల్లో మినుము పంటను గ్రామ పొలిమేరలో నల్లమల అటవీ ప్రాంతానికి చేరువలో సాగుచేసుకున్నాడు. అయితే ఆటవీ ప్రాంతం సమీపంలో ఉండడంతో వేరుశనగ పంటకు అడవి పందుల బెడద ఎక్కువైంది. దీంతో మధు భార్యకు చెప్పి ఆదివారం రాత్రి పంటకు కావలి చేసుకొనేందుకు వెళ్లాడు. సోమవారం ఉదయం మధు స్నేహితుడు పాతకోట వెంకటరమణ తను వేసుకొన్న పొలానికి నీళ్లు పెట్టుకొనేందుకు డీజిల్ తీసుకొని మధు వద్దకు వెల్లాడు. మచ్చపై నిద్రపోతున్న మధును వెంకటరమణ వెల్లి నిద్ర లేపగా లేవలేదు. అప్పటికే మధు కదలని స్థితిలో చనిపోయిన స్థితిలో ఉండడం గమనించి, విషయాన్ని వెంకటరమణ వెంటనే మధు భార్య అనితకు ఫోన్ చేసి తెలిపాడు. అక్కడికి వెల్లిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐఐ ఎం.కేశవ సిబ్బందితో కలసి సంఘటన స్థలికి వెల్లి మ ృతదేహాన్ని పరిశీలించారు. మ ృతదేహాన్ని మచ్చపై నుంచి క్రిందికి దించి పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మ ృతుడి భార్య అనిత ఇచ్చిన పిర్యాదు మేరు కేసు నమోదు చేసుకొన్నామని ఎస్ఐ తెలిపారు. కాగా మధు ఏదైనా విషపురుగుగాని, పాముగాని, గుండెపోటుతో చనిపోయాడ. ఇతర కారణాల చేత వలన చనిపోయినాడ అని భార్య పిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

**-పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి**





కొత్తపల్లి: పల్లె వెలుగు. పది పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకొని పరీక్షలకు హాజరయ్యారు. మూడుగంటల పాటు పరీక్షలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. కొత్తపల్లి, గోకవరం పరీక్షా కేంద్రాలను ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ ఎం.కేశవ, ఎంఈఓ-2 ఇనాయతుల్లాలు తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు. కొత్తపల్లి పరీక్షా కేంద్రంలో 176 మందికి గాను 178 మంది విద్యార్థులు హాజరు కాగా 3 గైహాజరు అయ్యారని పరీక్షల నిర్వహణాధికారి వెంకటరమణ ఆచారి, గోకవరం పరీక్షా కేంద్రంలో 90 మందికి గాను 83 మంది విద్యార్థులు హాజరై 7 మంది విద్యార్థులు గైహాజరు అయ్యారని పరీక్షల నిర్వహణ అధికారి వెంకటశివుడు తెలిపారు. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగాయి.

## ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ రూఫ్ లను ఏర్పాటు చేయాలి



నంద్యాల ప్రతినిధి. మార్చి 17 పల్లె వెలుగు.
):ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నంద్యాలలో ట్రాఫిక్ ఎక్కువ ఉండడం వలన ప్రయాణికులు సిగ్నల్స్ లో వద్ద అధిక సమయం వేచించాల్సి వస్తుంది. దీనివలన ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఎండ తాపంకు గురవుతున్నారు. కావున సిగ్నల్స్ వద్ద గ్రీన్ పరాదాలు ఏర్పాటు చేయాలని పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలోనే 40 డిగ్రీలు పైగా వేడి నమోదవుతుందని దీనిని పరిగణలోకి తీసుకొని మునిసిపాలిటీ అధికారులు నగరంలో సిగ్నల్స్ వద్ద గ్రీన్ రూఫ్ల ఏర్పాటు చేయా లన్నారు. ఈ సంవత్సరం ఎండల తీవ్రత ఎక్కువ ఉంటున్న నేపథ్యంలో నగర ప్రజల ఆరోగ్యం ద ృష్టిలో పెట్టుకొని గ్రీన్ రూఫ్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ రూపుల తో పాటు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రశాంతముగా తొలి రోజు పదవ తరగతి పరీక్షలు





జూపాడుబంగ్లా మార్చి 17 పల్లె వెలుగు. పదవ తరగతి పరీక్షలు సోమవారం సజావుగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్ లో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. హాల్ టికెట్ నెంబర్లను బోర్డుపై వెత్తుకునేందుకు ఎగబడ్డారు. విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రాల వద్దకు తల్లిదండ్రులు చేరుకోవడంతో కేంద్రాల వద్ద రద్దీగా మారింది. ప్రభుత్వ పాఠశాలలోపదవ తరగతి పరీక్షలకు 210 పదిమంది హాజరయ్యారు. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 22 0 మంది హాజరు కావాల్సి ఉండగా 217 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ విధించారు.

## ప్రతి అర్జీని పరిష్కరిస్తాం

**తహసిల్దార్ ఉమారాణి**

కొత్తపల్లి:పల్లె వెలుగు. రైతులు, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పీజేఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు, ప్రజా సమస్యలు ఏమున్నా అర్జీల రూపంలో అధికారులకు తెలియజేస్తే తప్పకుండా వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. అందులో భాగంగానే 4 రైతులు భూమి సర్వేకోసం, 1 భూమ సమస్యను పరిష్కారం చేయాలని వచ్చాయన్నారు. వీటిని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# రాయల్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 500ల ఈద్ కీట్ల పంపిణీ కార్యక్రమం








**నంద్యాల ప్రతినిధి :-మార్చి 17 పల్లె వెలుగు.**
స్థానిక నంద్యాల పట్టణం లోని నడిగడ్డ తాహెరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం వారు డాక్టర్ వి. యాఖుబ్ మరియు వారి సోదరులు వి. ఇసాక్ వలి రమదాన్ నెల సందర్భంగా నిరుపేద ప్రజలకు వారు జకాత్ రూపంలో 500 ఈద్ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు... డాక్టర్ వి యాకుబ్ %ం% అతవుల్లా ఖాన్ మాట్లాడుతూ ఇస్లాం ధర్మానుసారం సంపాదించినా మొత్తం నుండి జకాత్ తీయవలసివుంటుంది కావున ఈ జకాత్ రూపంలో తీసిన డబ్బుతో గత 15 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఈద్ కిట్లను పంపిణి చేయటం ఆనాయితీగా జరుగుతుందని దీని ఫలితంగా పేద కుటుంబాలు కూడా అందరిలాగే పండుగను లిస్థానిక నడిగడ్డ లోని రాయల్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 500ల ఈద్ కీట్ల పంపిణీ కార్యక్రమం తాహెరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాయల్ స్కూల్ యాజమాన్యం వారు డాక్టర్ వి. యాఖుబ్ మరియు వారి సోదరులు వి. ఇసాక్ వలి రమదాన్ నెల సందర్భంగా నిరుపేద ప్రజలకు వారు జకాత్ రూపంలో 500 ఈద్ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు...

డాక్టర్ వి యాకుబ్ %ం% అతవుల్లా ఖాన్ మాట్లాడుతూ ఇస్లాం ధర్మానుసారం సంపాదించినా మొత్తం నుండి జకాత్ తీయవలసివుంటుంది కావున ఈ జకాత్ రూపంలో తీసిన డబ్బుతో గత పన్నెండు సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఈద్ కిట్లను పంపిణి చేయటం ఆనాయితీగా జరుగుతుందని దీని ఫలితంగా పేద కుటుంబాలు కూడా అందరిలాగేపండుగనుజరుపుకోగలరని తెలిపిరి.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముస్లిం మాతాపెద్దలు శ్రీ అబ్దుల్ హాది మరియు ఎస్ డి పి ఐ పార్లమెంట్ నాయకులు అతవుల్లా అండ్ ఎస్ డి పి ఐ నంద్యాల పట్టణ అధ్యక్షులు ఏజాజ్ షరీఫ్ పాల్గోన్నారు వారి చేతులమీదుగా పేద ప్రజలకు అందజేశారు... ప్రముఖ ముస్లిమ్ మత పెద్దలు, మౌలానా అబ్దుల్ హాది, మాట్లాడుతూ, గత పన్నెండు సంవత్సరాలుగా వీరు ఈ చేస్తున్న సేవలు అభినందించదగినవని అల్లా కృప ఆశీస్సులు వీరిపై ఎల్లవేళలా ఉండాలని తెలిపిరి.ఈ కార్యక్రమంలో రాయల్ %ం%నారాయణ స్కూల్ అధినేత వి ఇషాక్ వలి,ఖాజాహుస్సేన్ యూసఫ్ నావభారత్ హుస్సేన్ ,శ్రీ సాయి వాణి స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ భాష , ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు బంధు మిత్రులు పాల్గోన్నారు...జరుపుకోగలరని తెలిపిరి.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముస్లిం మాతాపెద్దలు అబ్దుల్ హాది మరియు ఎస్ డి పి ఐపార్లమెంట్ నాయకులు అతవుల్లా అండ్ ఎస్ డి పి ఐ నంద్యాల పట్టణ అధ్యక్షులు ఏజాజ్ షరీఫ్ పాల్గోన్నారు వారి చేతులమీదుగా పేద ప్రజలకు అందజేశారు... ప్రముఖ ముస్లిమ్ మత పెద్దలు, మౌలానా అబ్దుల్ హాది, మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా వీరు ఈ చేస్తున్న సేవలు అభినందించదగినవని అల్లా కృప ఆశీస్సులు వీరిపై ఎల్లవేళలా ఉండాలని తెలిపిరి.ఈ కార్యక్రమంలో రాయల్ నారాయణ స్కూల్ అధినేత వి. ఇషాక్ వలి,ఖాజాహుస్సేన్ యూసుబ్ నవభారత్ హుస్సేన్ ,శ్రీ సాయి వాణి స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ భాష , ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు బంధు మిత్రులు పాల్గోన్నారు...

## మజ్జిగ పంపిణి చేసిన ఆర్య వైశ్య సంఘం

### -అధ్యక్షులు భావనశి మహేష్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . పల్లె వెలుగు.** ):నంద్యాలలోని బస్టాండ్ దెగ్గర ఉన్న స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు భవనసి నాగమహేష్ సహకారంతో ఎండ ఎక్కువ ఉన్నందున సోమవారం 10వ తరగతి పరీక్ష రాస్తున్న సుమారు 300 మంది విద్యార్థి విద్యార్థినిలకు పరీక్ష అనంతరం మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ రోజు పరీక్ష జరిగే వివిధ పాఠశాలల నందు మజ్జిగ పంపిణి కార్యక్రమం సభ్యుల సహకారంతో జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి మామిళ్ళ నాగరాజు,పసుపుల రాజశేఖర్,బింగుమాళ్ళ జగదీశ్,శేగు ఉపేంద్ర,కూర ప్రసాద్, సందీప్ తదితరులు పాలుగోన్నారు.



## మొదటి రోజే పదవ తరగతి పరీక్ష కు 9 మంది గైర్హాజరు

### పరీక్ష కేంద్రాల పర్యవేక్షణలో తాసిల్దార్ లక్ష్మీ నరసింహ



**అమరాపురంపల్లె వెలుగు. మార్చి 17:** మండల వ్యాప్తంగా మూడు సెంటర్ల పదవ తరగతి విద్యార్థి విద్యార్థినులు పరీక్ష రాశారు. తాసిల్దార్ పర్యవేక్షణలో స్థానిక ఎస్సై ఇషాక్ బాషా వారి సిబ్బంది పరీక్ష కేంద్రాలలో గట్టి బందోబస్తు నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి రాఘవయ్య మాట్లాడుతూ సెంటర్ 66003, సెంటర్ 66004, సెంటర్ 66005 గల మూడు సెంటర్ల కు గాను 635 మంది విద్యార్థిలు హాజరు కావలసినప్పటికీ అందులో 9 మంది గైర్హాజరు కావడం వల్ల మొత్తం మూడు సెంటర్లను కలిపి 626 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష హాజరై నట్లు మండల విద్యాధికారి రాఘవయ్య ఓ ప్రకటనలో తెలి పారు.

### వందమంది వినికిడి లోపం ఉన్న పిల్లలకు వినికిడి పరికరాలు

**అనంతపురం (అర్బన్ ) మార్చ్ 17 పల్లె వెలుగు.** అనంతపురం జిల్లా చికిత్స కేంద్రంలో జిల్లా వైద్యాధికారి దేవి, సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దివ్యాంగ మాసోత్సవం కార్యక్రమం జరిగింది. వినికిడి లోపం గల 100 మంది పిల్లకు ఓ ఫాండేషన్, సేకి -సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ వారి సహకారంతో వినికిడి పరికరాలను అందించారు.




## ఐఎఫ్ఎల్ఎస్ ఫైనాన్స్ సర్వీసెస్ ఆఫీస్ ను ప్రారంభం





### -ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . పల్లె వెలుగు.:** నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఐఎఫ్ఎల్ఎస్ పోలూరు బ్రాంచ్ మేనేజర్ తిరుపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన ఐఎఫ్ఎల్ఎస్ ఫైనాన్స్ సర్వీసెస్ ఆఫీస్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడతు లోన్ కోసం ఎక్కడెక్కడో తిరగాల్సిన అవసరం లేదని అధిక వడ్డీలకు డబ్బులు తీసుకోవాల్సిన అవసరం లేదని ఎవరికైనా లోన్ కావాలంటే తక్కువ వడ్డీతో ఐఎఫ్ఎల్ఎస్ ఫైనాన్స్ సర్వీసెస్ వారు లోన్స్ సౌకర్యం కల్పిస్తారన్నారు ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల బ్రాంచ్ మేనేజర్ మనోహర్ , మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ , జోజీ రెడ్డి , జయచంద్ర రెడ్డి , చూరి , కిరణ్ కుమార్ రెడ్డి , ఆస్మా , పక్కి రెడ్డి , అయూబ్ , ఇసుక చాంద్ , ఉప్పరి సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి , తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 72 ఫిర్యాదులు





### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం
### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైమ్. మార్చి 17 . పల్లె వెలుగు.** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా %ఖూ% ఫిర్యాదిదారుల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి ఆలోన్స్ పాల్గొన్నారు.

## పొగాకు బేళ్లు దగ్ధమైన ఘటనపై పోలీసుల విచారణ



**బనగానపల్లె మార్చి 17పల్లె వెలుగు.** మండల పరిధిలోని కాపులపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్న సమయంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో గ్రామానికి చెందిన కృష?య్య అనే వ్యక్తికి చెందిన పొగాకు ఎండ పెట్టేందుకు కట్టిన దోరణాలు దగ్ధమైన ఘటనపై సోమవారం సీఐ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో పోలీసులు గ్రామానికి చేరుకొని అగ్ని ప్రమాద ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులందరినీ విచారించి గ్రామ సభను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు వివరించారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో జరిగిన ఘటనలో ఎండబెట్టిన పొగాకు దోరణాలు తగలబడటంతో 1,50000 రూపాయలు పంట నష్టం జరిగినట్లు బాధితుడు కృష?య్య ఇదివరకే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు తొలిరోజు 7 మంది డుమ్మా...

**పల్లె వెలుగు. వెలుగోడు :** మండలంలో మొదటిరోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎం ఈ ఓ బ్రహ్మం నాయక్ తెలిపారు వెలుగోడు ఏపీ మోడల్ స్కూల్ 270 మంది విద్యార్థుల గాను 265 మంది జిల్లా పరిషత్ హై స్కూల్ లో 208 మంది విద్యార్థులకు గాను 206 మంది విద్యార్థులు పరీక్ష రాశారు డీ పాల్ స్కూల్లో 215 మంది పరీక్షలకు హాజరయ్యారు. మొత్తంగా 7 మంది పరీక్షలకు గైర్హాజరు



## ప్రజలకు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్లలను రద్దుచేయాలి- సిపిఎం



**బేతంచెర్ల మార్చి 1( పల్లె వెలుగు..** ప్రజలకు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్లను బిగించకూడదని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్ అధ్యక్షతన విద్యుత్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, వి.సుబ్బరాయుడు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖరు లు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో స్మార్ట్ మీటర్లు తీసుకొని వస్తే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి, స్మార్ట్ మీటర్లను బిగించకూడదని,స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగలగొట్టండి అని చెప్పినటువంటి ప్రస్తుత మంత్రి నారా లోకేష్, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లను కూటమి ప్రభుత్వమే బిగిస్తూ వాటిపైన స్పందించకుండా ఏమి తెలియనట్టుగా, కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు అన్నారు. టౌన్ లో ఇప్పుడే షాప్లలో స్మార్ట్ మీటర్లు బిగించారని, అయితే ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధ్వంసం చేయడానికి ఐనాసిపిఎం పార్టీగా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. అధికారంలో ఏ ప్రభుత్వం వచ్చినా, కార్పొరేట్ వ్యవస్థలకు ఆదాని,అంబానీ లకు ఊడిగం చేయడానికి ఈ ప్రభుత్వాలు ఉన్నాయి తప్ప, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకుండా ప్రజలపై మరింత భారాలు మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారు అన్నారు. అధికారంలోకి రాకముందు ఒక మాట,అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడే ఈ పాలక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే పోరాటలకు సిద్ధం కావాలని వారుప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలో ఇళ్లలో స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే వాటిని అడ్డుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. తక్షణమే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలను మరింత భారాలు మోపుతూ ఈ భారాలను తగ్గించడానికి, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం విద్యుత్ కార్యాలయ సిబ్బందికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్. రహంతుల్లా, ఎం వెంకటరమణ, రాజబాబు,శ్రీను, టింగు, యువరాజు, నరసింహా, వెంకటరమణ, నాగరాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొదటి రోజు పదవ తరగతి పరీక్షలకు 20 మంది డుమ్మా

### రుద్రవరం లో ఒక్కరు మాత్రమే గైర్హాజరు
### నరసాపురం లో 19 మంది గైర్హాజరు





**రుద్రవరం ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు. ):** రుద్రవరం మండలంలో రెండు కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించారు. ఒకటి మండల కేంద్రంలోనీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగా రెండవది నరసాపురం లో గల సెయింట్ థామస్ మార్తోమా హైస్కూల్. ఈ రెండు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 22 తరగతి గదులను కేటాయించారు. రెండు పరీక్ష కేంద్రాలలో 396 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 376 మంది మాత్రమే మొదటి రోజు పరీక్షకు హాజరయ్యారు. రుద్రవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మందికి గాను 219 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఒక్కరు మాత్రమే గైర్హాజరు అయ్యారు. నరసాపురం సెయింట్ థామస్ మార్తోమా హై స్కూల్లో 178 మందికి గాను 159 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 19 మంద విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి వీరరాఘవయ్య సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా ఏర్పాట్లు చేయించామన్నారు. ఒక తరగతి గదిలో లైటు వెలగడం లేదని పరీక్ష అయిన వెంటనే బాగు చేయించాలని తెలిపామన్నారు. విద్యార్థులకు మంచినీటి వసతి, కూర్చోడానికి బల్లలు బాత్రూంలు ఏర్పాట్లు పరిశీలించినట్లు తెలిపారు.

## పేదల ఇంటి స్థలం కోసం- సీపీఐ.
## అంబాపురం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలి.

### ఎంపీడీవో తహశీల్దారు వినతిపత్రంఅందజేత
### సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు.
### భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)

**బేతంచెర్ల మార్చి 17( పల్లె వెలుగు.).** బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు, ఇంటి పట్టాలను తక్షణమే మంజూరు చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు,సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గుడ్డ, నీడ, కనీస వసతులను కల్పించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి, పేద ప్రజల మీద రాజకీయ పెత్తనం చేస్తూ, ఇబ్బందులకు గురి చేస్తుందని, అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇంటి స్థలాలు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలైన నిరుపేదల పక్షాన వారికి అండగా నిలుస్తామని, తక్షణమే ప్రభుత్వం స్పందించి,పేదలకు మూడు సెంట్ల చొప్పున నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల అధికారులకు ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, తహశీల్దారు ప్రకాష్ బాబు లకు వినతిపత్రం సమర్పించారు. వారు స్పందిస్తూ పూర్తిస్థాయిలో విచారణ చేసి,అర్హులైన లబ్ధిదారులకు,వీలైనంత త్వరగా ఇంటి పట్టాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట రాముడు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, జిల్లా సమితి సభ్యులు సంజీవులు, నారాయణ, సూర్యప్రతాప్, కుమార్, అబ్బాస్, రామ్మోహన్, మనోహర్, మధు, శివనాగయ్య, బేతంచెర్ల మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఎర్రగుడి రాముడు, అంబాపురం గ్రామ నాయకులు సోమన్న, నాగేశ్వరరావు, శ్రీరాములు, భాస్కర్, నగేష్, రమేష్, మద్దిలేటి, మహమ్మద్, సురేష్, దస్తగిరి, ఎల్లకృష? తదితరులు పాల్గొన్నారు



# కౌలు రైతుల రక్షణ -సంక్షేమం కోసం సమగ్రమైన చట్టాన్ని తేవాలి



నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . పల్లె వెలుగు :కౌలు రైతుల రక్షణ -సంక్షేమం కోసం సమగ్రమైన చట్టాన్ని తేవాలని కౌలు రైతు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ కాటమయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి సోమన్న నరసింహులు ఈ కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి కే భాస్కర్ అన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 80% శాతం మంది భూములను కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటూ బ్రతుకుచున్నారని వారికి ప్రభుత్వ సహాయ సహకారాలు ఏమాత్రం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .నంద్యాల జిల్లాలో దాదాపు గ్రామాలలో 60 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని వారికి గుర్తింపు కార్డులు లేక బ్యాంకు రుణాలు అందక ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డులలో ఆరా కొర మందికి కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఇచ్చిన బ్యాంకు రుణాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కు చట్టం 2019 జీవోను అమలుచేసి చేసి ఏవి షరతులు లేకుండా చూడాలని భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు .గుర్తింపు కార్డులు ఉన్న కౌలు రైతులందరికీ బ్యాంకు పంట రుణాలు ఎలాంటి షరతులు లేకుండా వడ్డీ లేని రుణాలు రెండు లక్షల రూపాయల వరకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కౌలు వేసుకున్న పంటలు రైతులు నష్టపోతే వారికి పంట నష్టపరిహారము పంటల భీమా ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు .ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు 15



లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు .ప్రతి ఖరీఫ్ సీజన్ లో గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసికౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు బ్యాంకుల లో పంట రుణాలు ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల రైతు సంఘం మండల కన్వీనర్ అబ్రహం రైతు సంఘం నాయకుడు రైతు సంఘం నాయకుడు భాష గోపాలక ృష? గడివేముల మండల కన్వీనర్ ఇబ్రహీం ఎస్ రసూల్ రఫీ నబి సాహెబ్ ఈశ్వరమ్మ రజాక్ జమాలయ్య పాల్గొన్నారు.

# సంయుక్తంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






భీమవరం చీఫ్ బ్యూరో : మార్చి 17,పల్లె వెలుగు అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, సంయుక్తంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలు పరిశీలించి నిరీ?త గడువులోగా అర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చే అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించి ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా సమాచార సేకరణ అనంతరం ప్రకటించే ర్యాంకుల్లో జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా క ృషి చేయాలన్నారు. "స్వరా?ంధ్ర- స్వఛ్ దివాస్" కార్యక్రమంలో భాగంగా గత శనివారం ముఖ్యమంత్రి తణుకు పర్యటన కార్యక్రమాన్ని అధికారులు అందరూ ఎంతో కష్టపడి పనిచేసి విజయవంతం చేశారన్నారు. అక్టోబర్, 2 తర్వాత ముఖ్యమంత్రి జిల్లాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారని ఈ లోపు గానే పశ్చిమగోదావరి జిల్లాను అత్యంత పరిశుభ్రత జిల్లాగా సిద్ధం చేసేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల నుండి అందిన 271 దరఖాస్తులలో ముఖ్యంగా....ఏభీమవరంలి పట్టణానికి చెందిన తిరుమణి నాగరాణి తాను అద్దె ఇంటిలో నివాసముంటున్నానని, పిల్లలతో చాలా ఇబ్బందులు పడుతున్నాని నాకు టిడ్కో ఇల్లు గాని, ఇంటి స్థలం గాని ఇప్పించాలని అర్జీలో కోరారు. ఏగణపవరంలి మండలం సరిపల్లె గ్రామానికి చెందిన నంద్యాల రామలింగరాజు అర్జీని అందజేస్తూ చినరామచంద్రపురం పరిధిలో ప్రభుత్వ భూమి కబ్జా చేసి అందులో భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మించి ఆదాయం పొందుతున్నారని, అన్యాక్రాంతమైన భూమి గణపవరం పంచాయతీకి అప్పగించాలని కోరారు. ఏమొగల్తూరులి మండలం కొత్తోట గ్రామానికి చెందిన కొప్పనాతి ఏడుకొండలు అర్జీనిస్తూ దిగమర్రు - లోసరి రోడ్డు విస్తరణలో మా భూమిని తీసుకున్నారని దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.ఏఅత్తిలిలి మండలం బల్లిపాడుకు చెందిన భాషాబత్తుల శ్రీనివాస్ తనకున్న 62 సెంట్లు భూమి ఆన్లైన్ లో కనిపించడం లేదని, నా పేరు మీద సంబంధిత భూమి ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరారు. ఏకాళ్ళ మండలం వేంపాడు గ్రామానికి చెందిన దాసరి సువర? ఆర్జినిస్తూ నా అల్లుడు కూతురు నా సొంత ఇంటి దస్తావేజులు తీసుకొని తిరిగి ఇవ్వకుండా అడిగితే నాపై దౌర్జన్యం చేస్తున్నారని, దయచేసి నా ఇంటి దస్తావేజులు ఇప్పించాలని కోరారు ఏఅత్తిలి మండలం స్కిన్నేరపురం గ్రామానికి చెందిన అందే సుబ్రహ్మణ్యం అర్జీనిస్తూ పంచాయతీకి సంబంధించిన 21 సెంట్లు భూమి కబ్జాకు గురైందని ప్రజా ప్రయోజనాల ద ృష్ట్యా ఆ స్థలాన్ని తిరిగి పంచాయతీకి అప్పగించాలని కోరారు. ఏఅత్తిలి మండలం స్కిన్నేరపురం గ్రామానికి చెందిన ఆకుమర్తి సత్యనారాయణ అర్జీని ఇస్తూ ప్రస్తుతం ఉన్న గ్రామంలో ఉన్న స్మశాన వాటిక అవసరాలకు సరిపోవడం లేదని, స్మశాన వాటికకు అదనపు స్థలం కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 17, పల్లె వెలుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం నుంచి ప్రారంభమైన పదోతరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం పట్టణంలోని శ్రీ చింతలపాటి బాపిరాజు స్మారకోత్సవ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తొలుత తరగతి గదులను పరిశీలించి, జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో వెలుతురుకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు వ్రాసేటప్పుడు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండడా ప్రశాంతముగా ఉండాలని, అప్పుడే పరీక్షలు బాగా రాయగలుగుతారని సూచించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర వసతులను పరిశీలించారు. వైద్యశిబిరాన్ని సందర్శించారు. అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించి, అవసరమైన మందులను అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని డిఇఓను ఆదేశించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 128 పరీక్షా కేంద్రాలలో 24,393 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు నేటి నుండి హాజరు అవుతున్నారు. మార్చి 17న జరిగిన ప్రథమ భాషతెలుగు పరీక్షకు 22,692 మంది విద్యార్థులకు గాను 22091 మంది విద్యార్థులు హాజరు కాగా 601 మంది విద్యార్థులు గైర్హాజరైనారనీ, హాజరు శాతం 97.35% గా ఉందన్నారు. అలాగే హిందీ పరీక్షకు ఇద్దరు విద్యార్థులకు గాను నూరు శాతం హాజరయ్యారని తెలిపారు. ఈ రోజు ఫ్లయింగ్ స్క్వాడ్ 46 పరీక్షా కేంద్రములు, జిల్లా స్థాయి పరిశీలకులు 04 పరీక్షా కేంద్రములు, జిల్లా విద్యాశాఖాధికారి వారు 05 పరీక్షా కేంద్రములు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ 04 పరీక్షా కేంద్రములు మొత్తం 60 పరీక్షా కేంద్రములను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు పరీక్షలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ సదుపాయము, త్రాగు నీరు, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ఫస్ట్ ఎయిడ్ సదుపాయములు ఏర్పాటు చేయడమైనదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, పరీక్షా కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరంలో జిరాక్స్ సెంటర్ లు ఉదయం 9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్ష సమయము నందు తెరవకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు పరీక్షలకు సంబందించి ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెం.08816-297200 కు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు కాల్ చేయవచ్చునని తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సందరరేలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, డిపార్ట్మెంట్ అధికారి ఐ.వి.ఆర్ మోహన్ రావు, చీఫ్ సూపరింటెండెంట్ జె.సీతారామ మూర్తి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## టైలరింగ్ శిక్షణ తరగతులకు దరఖాస్తు చేసుకోండి: మండల కన్వీనర్ గణేష్

అమరాపురం పల్లె వెలుగు మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళల ఆర్థిక అభివ ృద్ధి ధ్యేయంగా టైలరింగ్ శిక్షణ తరగతులకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తోందన్న విషయం తెలిసిందే. మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ నందు బీసీ, పిడబ్ల్యూఎస్, కాపు కులస్థులలు ఈ టైలరింగ్ శిక్షణ తరగతులకు అర్హులు అంటూ తేదేపా మండల కన్వీనర్ గణేష్ ప్రకటనలో తెలిపారు. త్వర తగిన ఈ నెల 22 వరకు చివరి తేదీ ఉంటుందని కూటమి ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా ఉన్న బీసీ కులానికి చెందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇళ్లను కూల్చి వేస్తారా

చిత్తూరు జిల్లా బ్యూరో, కుప్పం పల్లె వెలుగు మార్చి 17 : కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని సంతూరు గ్రామ సమీపంలో సుమారు 20 పేద దళిత కుటుంబాలకు చెందిన ఇళ్లను కూల్చివేయడం దారుణమని కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల గోపి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇళ్లను కూల్చి వేస్తారా అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని ఆవుల గోపి స్పష్టం చేశారు. అనంతరం బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నేతలు పరామర్శించారు.



## అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ని కలిసిన చింతలపూడి ఎమ్మెల్యే.



మార్చి 17 పల్లె వెలుగు ఏలూరు చీఫ్ బ్యూరో ఏలూరు కలెక్టరేట్ లో సోమవారం సాయంత్రం చింతలపూడి నియోజకవర్గ నాలుగు మండలాల రోడ్లు మరియు అభివ ృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారితో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సమావేశమై సంబంధిత నివేదిక సమర్పించారు. కలెక్టర్ వారిని కలిసిన వారిలో ఎమ్మెల్యే వారితో పాటు మాజీ కన్వీనర్, మాజీఏయంసి చైర్మన్ జగ్గవరపు. ముత్తారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గంటా మురళి,చింతలపూడి నియోజకవర్గ,నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు వున్నారు.

# ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టండి

### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని భారత పౌర విమానాయ శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం అందించారు .సోమవారం ఢిల్లీలోని కేంద్ర పౌర విమానాయశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడును ఆయన కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెడతామని తెలిపి ఆయన పేరు పెట్టకుండా రాయలసీమ ప్రజలను విస్మరించారని విమర్శలు చేశారు. బ్రిటిష్ వారిపై తొలి తిరుగుబాటునేత, తొలి స్వాతంత్ర్య సమరయోధుడు, రాయలసీమ ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ఓర్వకల్లు విమానాశ్రాయానికి పెట్టాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించడం పట్ల ఆమె ధన్యవాదములు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడిట్



చిత్తూరు జిల్లా బ్యూరో, కుప్పంపల్లె వెలుగు మార్చి 17 : కుప్పం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత రెండు సంవత్సరాలకు సంబంధించి అకాడమిక్ ఆడిట్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ షేక్ బే నజీర్, కిరణ్ బాబులు అకాడమిక్ ఆడిటర్లుగా వ్యవహరించారు. అలాగే కళాశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

## వివేకానంద స్కూల్ పై చర్యలు తీసుకోండి : రాకెట్ల చందు నాయక్



ఉరవకొండ అనంతపురం జిల్లా మార్చ్ 17 పల్లె వెలుగు ఉరవకొండ మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘం అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం అనంతపురం జిల్లాలోని గ్రీవెన్స్ సందరరేగా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. స్థలం, పాఠశాలను ప్రభుత్వం చూపించకుండా అనుమతులు తీసుకొని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఫిర్యాదులో వివరించారు.

## గుర్రపు డెక్కలో పోషక విలువలు అధికంగా ఉంటాయి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి

భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి17 పల్లె వెలుగు జిల్లాలో ప్రయోగాత్మకంగా గుర్రపు డెక్కతో వర్మీ కంపోస్ట్ రూపొందించడానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు చదలవాడ నాగరాణి డి ఆర్ డి ఏ, వ్యవసాయ, ఇరిగేషన్, డిపిఓ, టూరిజం శాఖల అధికారులతో సమావేశమై గుర్రపు డెక్కతో వర్మీ కంపోస్ట్ రూపొందించడానికి చర్చించడం జరిగినది. తదనంతరం గుర్రపు డెక్కతో ఆర్నమెంటల్ వస్తువులను కూడా రూపొందించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గుర్రపు డెక్కలో పోషక విలువలు అధికంగా ఉంటాయని, వర్మీ కంపోస్ట్ రూపొందించడం ద్వారా నత్రజని వంటి పోషకాలు మొక్కలు విరివిగా ఎదగడానికి తోడ్పాటునిస్తాయన్నారు. ఆకువీడు మండలం సిద్దాపురం గ్రామంలో తొలుత గుర్రపు డెక్క నుండి వర్మీ కంపోస్ట్ తయారు చేయడాన్ని ప్రారంభించడం జరుగుతుందని, తదుపరి మూడు గ్రామాలను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరుగుతుందన్నారు. పచ్చి గుర్రపు డెక్కన్ కొద్ది రోజులు ఆరుదల చేసి ముక్కలుగా కట్ చేసి ఆవు పేడ, తదితర పదార్థాలను మిక్స్ చేయడం ద్వారా వర్మీ కంపోస్ట్ రూపొందించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో గుర్రపు డెక్క ద్వారా వర్మి కంపోస్ట్ ను రూపొందించి అమ్మకాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వర్మీ కంపోస్ట్ ను పెరటి తోటలు, వరి సాగు, పూలు, పండ్ల తోటలు తదితర ప్రదేశాల్లో వినియోగించుకోవచ్చని, తద్వారా ఎక్కువ పోషకాలను మొక్కలకు అందించడంతో ఫల సాయం అధికంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివ ృద్ధి అధికారి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి అరుణ శ్రీ, ఇరిగేషన్ శాఖ ఎఈ వెంకటేశ్వరరావు, జిల్లా పర్యటక శాఖ అధికారి అప్పారావు పాల్గొన్నారు.



# సుస్థిరాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర కీలకం

**2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం-సహకార వ్యవస్థ పై ప్రజలకు అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలి- అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం**

ఏలూరు చీఫ్ బ్యూరో , మార్చి , 17 పల్లె వెలుగు : దేశ సుస్థిర అభివృద్ధిలో సహకార సంస్థల పాత్ర కీలకమని, సహకార సంఘాల వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం జరిగిన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రకటించిందన్నారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సహకార వ్యవస్థ స్థిరమైన జీవనోపాధి సృష్టించుటకు వారి ఆర్థిక అభివృద్ధికి కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి, సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు సహకార వ్యవస్థను గురించి ప్రజలలో అవగాహన కలిగించేందుకు ర్యాలీలు, సమావేశాలు, మారథాన్ లు నిర్వహించాలన్నారు. జిల్లాలో 2025 సంవత్సరంలో నెలవారీగా చేయవలసిన పనులపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ప్రణాళిక ననుసరించి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సహకార శాఖాధికారులను ఆదేశించారు. సహకార వ్యవస్థ ద్వారా సమాజాభివృద్ధిపై పాఠశాల స్థాయి నుండి అవగాహన కలిగించేందుకు మార్చి నెలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సర్వసభ్య సమావేశాలలో ద్వారా వ్యవసాయ రంగం, ఇతర రంగాలకు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయాలన్నారు. సహకారరంగాన్ని ఉన్నతమైన వ్యవస్థగా రూపొందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగంలో తీసుకున్న సంస్కరణల గురించి చేస్తున్న కార్యక్రమాలను వివరించాలన్నారు. ఏప్రిల్ నెలలో రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, స్వర? ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని, సహకార రంగ అభివృద్ధిలో మహిళా పొదుపు సంఘాల పాత్ర గురించి తెలియజేయాలన్నారు. మే నెలలో సహకార రంగాలలో సుపరిపాలనకు తీసుకోవలసిన చర్యలు గురించి సహకార సంఘాల సభ్యులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ నెలలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. జులై నెలలో జులై,5వ తేదీ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా ర్యాలీలు, మారథాన్ లు నిర్వహించాలన్నారు. ఆగష్టు లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ లో పాఠశాలలు, కళాశాలల్లో సహకార వ్యవస్థ, దేశ అభివృద్ధిలో పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సాగు రైతులు, ఉద్యానవన రైతులు , మత్స్యకారులకు వారి పంట సీజన్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్టోబర్ నెలలో సమావేశాలు నిర్వహించి రైతుల సేవలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ పాత్ర అనే అంశాన్నితెలియజేయాలని, వనమహోత్సవ కార్యక్రమాన్ని



నిర్వహించి మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. నవంబర్ లో పాఠశాలలు, కళాశాలల్లో సహకార రంగంలో అర్బన్ బ్యాంకులు సేవలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిసెంబర్ లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, ఉద్యోగులు సహకార పరపతి సంఘాలు, తదితర పరపతి సెమినార్లు నిర్వహించాలని కలెక్టర్ సహకార శాఖాధికారులను ఆదేశించర్రు. సహకార సంఘాల సక్రమ నిర్వహణ నిమిత్తం అందుకు తగిన విధంగా వాటిలో జరిగే సభ్యత్వం, డిపాజిట్లు, రుణాలు, పెట్టుబడులు, తదితర లావాదేవీలు అన్నీ నిర్దేశించిన సమయంలో కంప్యూటరీకరణ చేయాలన్నారు. సహకార వ్యవస్థ ద్వారా జరిగే సమాజాభివృద్ధిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించడంతోపాటు సహకార రంగాన్ని జిల్లాలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జిల్లా సహకార శాఖాధికారి ఏ . శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాష, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ సహకార సంవత్సరం థీమ్ లోగో ని కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు.

# మినుములు, పెసలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

**వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీకాంత్ నెంబర్: 9100955934, కంట్రోల్ రూమ్ నెంబర్: 7702003584**

**జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**

ఏలూరు చీఫ్ బ్యూరో ,మార్చి, 17 పల్లె వెలుగు : ఎ.పి.మార్క్ ఫేడ్ మరియు నాఫేడ్ అధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో మినుములు, పెసలు(అపరాలు) కొనుగోలు కేంద్రాలు నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెసలు కొరకు పెదపాడు, వట్లూరు, డిసిఎంఎస్ ఏలూరు, జాలిపూడి, దెందులూరు సొసైటీలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మినుములు కొరకు లింగాల, దేవపూడి, తామరకొల్లు, డిసిఎంఎస్ ఏలూరు, దెందులూరు, డిసిఎంఎస్ అప్పన్నవీడు, పెదపాడు, వెంకటాపురం సొసైటీలలో కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సిఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు కూడా తమకు కేటాయించిన తేది ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి తమ పంటను విక్రయించుకోవచ్చున్నారు. క్వింటా ప్రభుత్వం మద్దతు ధర పెసలు రూ. 8,682/- మరియు మినుములు రూ.7,400/- కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు.

నాణ్యత ప్రమాణాల వివరములు..

ఇతర వ్యర్థా పదార్థాలు 2 శాతం, దెబ్బతిన్న పప్పుదినుసులు గింజలు 3శాతం, కొద్దిగా దెబ్బతిన్న , రంగులేని పప్పుదినుసు గింజలు 4శాతం, పక్వానికి రాని, ముడత/కుచించుకుపోయిన పప్పుదినుసులు గింజలు 3శాతం, ఇతర పప్పుదినుసు గింజలు 3 శాతం, పురుగు పట్టిన పప్పుదినుసు గింజలు 4శాతం, తేమ శాతం 12శాతం, రైతుల వద్ద నుండి మాత్రమే మద్దతు ధరపై కొనుగోళ్ళు చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు కలిగిన పెసలు మరియు మినుములు మాత్రమే కొనుగోళ్ళు నగదు రైతు బ్యాంకు ఖాతాకు నేరుగా చెల్లిస్తామన్నారు.

వివరాల కొరకు సంప్రదించవలసిన నంబర్లు: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీకాంత్, నెంబర్: 9100955934,

కంట్రోల్ రూమ్ నెంబర్: 7702003584, నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.



# పదవ తరగతి పరీక్ష విద్యార్థులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం.







**బైర్లూటి ప్రభుత్వ గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ నిర్వాకం.**
**15 కిలోమీటర్ల దూరంలోని ఆత్మకూరు పరీక్షా కేంద్రాలకు బాలికలను డొక్కు ఆటోలలో తరలించిన ప్రిన్సిపల్.**
**సిద్దాపురం చెరువు సమీపంలో విద్యార్థుల ఆటో అదుపుతప్పి న ఆటో.**
**క్షణాల్లో తప్పిన పెను ప్రమాదం.**
**ఆటో లారీని ఢీ కొట్టి ఉంటే .. 15 మందికి పైగా విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందేవారు.**

**నంద్యాల జిల్లా కలెక్టర్, డీఈవో అధికారులు మా పిల్లలను కాపాడమని మొరపెట్టుకుంటున్న గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు.**

ఆత్మకూరు మార్చి 17పల్లె వెలుగు , నంద్యాల జిల్లా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలను చేరుకోవాలని హడావుడిగా పరుగులు తీశారు.అయితే ఆత్మకూరు కు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న చెంచు గిరిజనుల కోసం ఏర్పాటుచేసిన గిరిజన ఆశ్రమ పాఠశాలలోని బాలికలు పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం ఏడున్నర గంటలు దాటిన ఆ పాఠశాల ప్రిన్సిపల్ హాల్ టికెట్లు ఇవ్వకపోగా నంద్యాల నుంచి ఏడున్నర గంటలకు బైర్లూటి హాస్టల్ చేరుకుంది. 34 మందికి పైగా బాలికలు 15 కిలోమీటర్ల దూరంలోని ఆత్మకూరులోని ఏడు కేంద్రాల్లో పరీక్షలు రాసేందుకు ఉదయం ఎనిమిది గంటలకు ఆయా కేంద్రాల్లో ఉండాల్సి ఉండగా బాలికలను పరిమితికి మించి డొక్కు ఆటోలలో ఆత్మకూరుకుపశువులు, గొర్రెలను సంతకు తరలించినట్లు చేర్చింది. దీన్ని గమనించిన చెంచు గిరిజనుల బాలికల తల్లిదండ్రులు తమ పిల్లలను బైకులపై ఆత్మకూరు పరీక్ష కేంద్రాలకుతీసుకువెళ్లారు. బైర్లూటి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ ప్రవర్తించిన తిరుపట్ల విద్యార్థుల ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో తమ ప్రాణాల పోతే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. బైర్లూటి మహిళ ప్రిన్సిపాల్ పదవ తరగతి పరీక్షలు రాసే బాలికల పట్ల ప్రవర్తించిన తీరుపై నంద్యాల జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారుల కు బైర్లూటి చెంచు గిరిజనలు ఫిర్యాదు చేశారు.

## ఎంటెక్ ఇంజనీరింగ్ విద్యార్థులు విజయకేతనం

చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు , కుప్పం మార్చి 17 : కుప్పం ఇంజనీరింగ్ కళాశాల అటనామస్ హోదాలో ఫిబ్రవరిలో నిర్వహించిన ఎంటెక్ ప్రథమ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్స్ పరిశీలకులు ప్రొఫెసర్ డాక్టర్ వి బి. చిత్ర, ప్రిన్సిపాల్ డా. ఏ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కరన్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం. సోమ సుందరంలు కలిసి సోమవారం పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజు మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ హోదాలో నిర్వహించిన ఎంటెక్, ఎంబీఏ ప్రథమ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచారని పేర్కొన్నారు. విజయాన్ని కొనసాగిస్తూ కళాశాలలోని వనరులను సద్వినియోగం చేసుకోని భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష ఫలితాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అనంగి జోష? 87.97% ప్రథమ స్థానం, వివిఎల్ఎస్ఐ కి చెందిన టి. హర్షిత రాజ్ 86.76% ద్వితీయ స్థానం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎం . ఏకాంబరం 86.49% తృతీయ స్థానంలో ఉత్తీర?త సాధించారు. అదేవిధంగా ఎంబీఏ ఫలితాల్లో బి ఎల్. నాగలక్ష్మి 87.75% ప్రథమ స్థానం, సౌమ్యశ్రీ 86.25% ద్వితీయ స్థానం, ఎం ఉదయశ్రీ 84.38 % తృతీయ స్థానం లో ను ఉత్తీర?త సాధించారు. అత్యధిక శాతం విద్యార్థులు డిస్టింక్షన్, ప్రథమ శ్రేణిలో ఉత్తీర?త సాధించారు. కళాశాల చైర్మన్ బీసీ నాగరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్, సీఈఓ సాగర్ రాజ్, ఎం బి ఓ విభాగధిపతి డాక్టర్ మునీంద్ర, విభాగధిపతులు విద్యార్థులను అభినందించారు.



## ఏజిపి గా కమతం బాల గుర్రెడ్డి నియామకం



సిరివెళ్ల పల్లె వెలుగు ఆళ్లగడ్డ సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్( ఏజిపి) గా శిరివెళ్ళమండలం, యర్రగుంట్ల గ్రామానికి చెందిన న్యాయవాది శ్రీ కమతం బాల గుర్రెడ్డి గారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈయన గత 20 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉన్నారు. ఏజిపి గా ఈయన నియామకం పట్ల ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమతం బాల గుర్రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఏజిపి గా నియామకానికి సహకరించిన గౌరవ ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు శ్రీమతి భూమా అఖిలప్రియ గారికి, తెదేపా నాయకులు శ్రీ భార్గవరామ్ నాయుడు గారికి మరియు శ్రీ భూమా జగత్ విక్యాత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్టు తెలిపారు.


## లబ్ధిదారులకు త్వరగా రుణాలు మంజూరు చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 17 పల్లె వెలుగు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఎంపికైన వారికి త్వరగా రుణాలు మంజూరు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బ్యాంకర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూ లు నిర్వహించినా ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. 1:2 నిష్పత్తిలో లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద రుణాలు మంజూరు కావాల్సి ఉందన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలించి త్వరగా పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎల్.డి.ఎం.విశ్వనాథ్ రెడ్డి, సి.ఎం.ఎం. కృష?వేణి, సోము, బ్యాంకర్లను పాల్గొన్నారు.

## ఏపీపీ బత్తిన శివప్రసాద రావును కలిసిన చెన్నకేశవరావు



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివ ప్రసాదరావు ను రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు దళితరత్న కాటమాల చెన్నకేశవరావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆళ్లగడ్డ పట్టణంలో బత్తిని శివ ప్రసాదరావు కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు మర్యాదపూర్వకంగా కలిసి బత్తిని శివ ప్రసాదరావు ను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా కాటమాల చెన్నకేశవరావు మాట్లాడుతూ బత్తిని శివ ప్రసాదరావు ఆళ్లగడ్డ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బత్తిని శివ ప్రసాదరావు జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సభార్డినేటర్ సన్మానించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యాలయంలో సభార్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న పి. కోటేశ్వరమ్మ సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా శాసన కార్యాలయంలో మహిళా ఎమ్మెల్యేలు కోటేశ్వరమ్మ ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందనలు తెలిపి సహాయం అందించారు. విధి నిర్వహణలో కోటేశ్వరమ్మ అందించిన సేవలు చిరస్థాయిగా ఉంటాయని , ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

## ప్రశాంతంగా మొదటి రోజు పదవ తరగతి..పరీక్షలు.




గడివేముల పల్లె వెలుగు : నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని గడివేముల, గని ,సెయింట్ పాల్,శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు నిర? యించుకునేందుకు ప్రారంభమైన సంవత్స రిక పూర్తి పరీక్షల నిర్వహన కోసం విద్యా శాఖ అధికారులు విద్యార్థుల పరీక్షలు రాసేం దుకు అనుగుణంగా రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడంతో విద్యార్థిని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారు.ప్రథమ పరీక్ష కేంద్రం జడ్పీహెచ్ఎస్ లో పరీక్షల చీఫ్ అధికారి విక్టరీ ఇమ్మానియేల్, విద్యాశాఖ డిపార్ట్మెంట్ అధికారిగా నాగయ్యల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహింపగా 207 మంది విద్యార్థులకు గాను 206 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు.ద్వితీయ కేంద్రం ఆదర్శ పాఠశాలలో పరీక్షల చీఫ్ అధికారిగా పి. ప్రతాప్,విద్యాశాఖ డిపార్ట్మెంటల్ అధికారిగా రాంబాబు రెడ్డిల ఆధ్వర్యంలో 217 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహింపగా 216 విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని విద్యాశాఖాధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 విధించి విద్యార్థుల పరీక్షలకు భంగం కలవకుండా గట్టి బంధం వస్తే ఏర్పాటు చేశారు.

# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు





## పది పరీక్షలకు 15 మంది విద్యార్థులు గైర్హాజరు

మహానంది, మార్చి 17 పల్లె వెలుగు):- మహానంది మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ రామసుబ్బయ్య తెలిపారు.మహానంది మండలం లోని తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్,గాజులపల్లె గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,క్రీస్తుజ్యోతి పాఠశాలలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఉదయం 8 గంటల నుండే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు చేరుకున్నారు.పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని వారికి కేటాయించిన సీట్లు చూసుకుని,పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.హాల్ టికెట్లను పరిశీలించిన అనంతరం పరీక్షా కేంద్రం లోనికి విద్యార్థులను అనుమతించారు.పాఠశాల పరీక్ష కేంద్రాల్లో ప్రతిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో,పదో తరగతి పరీక్షలు మొదటిరోజు ముగిసాయి..ఈ సందర్భంగా ఎంఈఓ రామసుబ్బయ్య మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన 3 పరీక్షా కేంద్రాల్లో 554 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 539 మంది హాజరయ్యారని,15 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు.

# సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇ క్యాబినెట్ సమావేశం

అమరావతి చీఫ్ బ్యూరో పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర?యాలు..



1.ఆర్థిక శాఖ

-భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 205 ద్వారా సంప్రాప్తించిన అధికారానికి లోబడి, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తదుపరి ఖర్చుల కోసం గ్రాంట్ల డిమాండ్ల అనుబంధ ప్రకటన ఆమోదం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

2.ఉన్నత విద్యా శాఖ:

-గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (%ఎఎ×ఖ%) ని బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీ కింద ప్రైవేట్ విశ్వవిద్యాలయ స్థాపనకు అనుమతి ఇచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల (స్థాపన మరియు నియంత్రణ) చట్టం 2016 (చట్టం నం. 3 ఆఫ్ 2016) షెడ్యూల్‌ను సవరించడానికి ముసాయిదా బిల్లు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-విద్యా ప్రమాణాల మెరుగుకు, ఉన్నత విద్య అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు, ఆర్థిక ప్రగతిని మరియు పరిశోధనాత్మక సామర్థ్యాలను పెంచేందుకు ఈ సవరణ దోహదపడుతుంది.

3.పాఠశాల విద్యా శాఖ:

-రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల బదిలీ నియంత్రణ చట్టం, 2025 ను ప్రవేశపెట్టడానికి రూపొందించిన ముసాయిదా బిల్లు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009 (%ఇఖ% చట్టం, 2009) మరియు దాని క్రింద రూపొందించబడిన నియమాల ప్రకారం మునిసిపల్ పరిమితులు, ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) రేట్లు, రవాణా సౌకర్యాల లభ్యత ఆధారంగా ఆవాసాలను కేటగిరీలు %×, ××, ×××%, మరియు %×ఎ%లుగా వర్గీకరించడం ద్వారా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సమాన అవకాశాలు నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలను నియంత్రించేందుకు ఈ బిల్లు దోహదపడుతుంది.

4.పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

ప్రాంతంలోని వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపు సమీక్షకు సంబంధించి మంత్రుల బృందం చేసిన సిఫార్సులను ఆమోదించడానికి మరియు అమరావతి భూ కేటాయింపు నియమ, నిబంధనలు, 2017 ప్రకారం మంత్రుల బృందం చేసిన సిఫార్సులపై అవసరమైన చర్యలు తీసుకోవడానికి కమిషనర్, %గ్రాణా=జూా% కి అనుమతి ఇవ్వడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

5.పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

-(ఎ) రూ.390.06 కోట్ల విలువైన %గ్రాణా=జాచీజూ 400ఖఎ ఇజ% లైన్ (18 %ఖవీ%) మరియు %గ+ఇగా 400ఖఎ ఇజ% లైన్ల (20 %ఖవీ%) రీరూటింగ్ యొక్క బ్యాలెన్స్ పనులకు మరియు రూ.1082.44 కోట్ల విలువైన %చీ%10 నుండి %చీ13 - జూ%1 జంక్షన్ వరకు %ఖ+% కేబుల్స్ ద్వారా 220%ఖఎ జుఎ% లైన్ల రీరూటింగ్ బ్యాలెన్స్ పనులకు సంబంధించి పరిపాలనా అనుమతుల నిమిత్తం

-(బి) ఈ పనులలో రూ.390.06 కోట్ల పనులను అంచనా నిర్మాణ వ్యయం కంటే 8.99% అదనపు మొత్తానికి మెస్సర్స్ పివిఆర్ కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాదు మరియు మెస్సర్స్ కె.రామ చంద్రరావు ట్రాన్స్‌మిషన్ %ఁ% ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు సంయుక్తంగా చేపట్టేందుకు అనుమతిని నిస్తూ, అలాగే బెంగళూరులోని మెస్సర్స్ బివిఎస్ఆర్‌ఎన్‌ప్రాజెక్ట్ ఇండియా లిమిటెడ్, బెంగుళూరు వారికి రూ.1082.44 కోట్లకు అంచనా వ్యయం కంటే 8.98% ఎక్కువ శాతానికి అప్పగించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

6.పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

-ప్యాకేజీ %ఄఄఄ××% క్రింద రూ.834.46 కోట్లతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణం, వరద నీటి కాలువ మరియు జాతీయ రహదారి-16 వరకు %జూ%13 రోడ్డు విస్తరణకై ఏకమొత్తంగా 2 సంవత్సరాల %ఇవటవషి గ్రాణఎఇఁ్తీఏ వ్రవీఈఈ% తో పరిపాలనా అనుమతి ఆమోదం కోసం %గాణజూ%, విజయవాడ వారు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

- 7.పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

-ప్యాకేజీ %ఄఄఄ×% క్రింద రూ.307.59 కోట్లతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణం, వరద నీటి కాలువ మరియు జాతీయ రహదారి మంగళగిరి వరకు %జు%15 రోడ్డు విస్తరణకై ఏకమొత్తంగా 2 సంవత్సరాల %ఇవటవషి గ్రాణఎఇఁ్తీఏ వ్రవీఈఈ% తో పరిపాలనా అనుమతి ఆమోదం కోసం %గాణజూ%, విజయవాడ వారు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

8.పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

-(%ఆ%) శాసనసభ మరియు హైకోర్టు (%ఆఆ%) సచివాలయం మరియు %ాణ% టవర్ల నిర్మాణపు కాంట్రాక్టులను ముందుకు తీసుకు వెళ్లేందుకు ఉన్న సమగ్ర నిర్మాణ సేవలకు సంబంధించి కరెన్సీ సీలింగ్ నిబంధనను సవరించడానికి చేసిన ప్రతిపాదకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

9.పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

-రూ.22,607.11 కోట్ల విలువైన 22 పనులకు %గా%1 బిడ్లను ఆమోదించడానికి %గ్రాజ=జాా% కమిషనర్‌కు అధికారం ఇచ్చే ప్రతిపాదన, %గా%1 బిడ్లకు ఈ పనులను అప్పగించడానికి %గ్రాణా% జారీ చేయడం మరియు %గ్రాజ=జాా% అథారిటీ వారి తీర్మానం నెం.491/2025 ద్వారా 512/2025 వరకు ఆమోదించిన నిర?యాన్ని అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

10.పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

-ప్రపంచ బ్యాంకు, %గాణడీ, ఎఖణజూ, ఖటజౌ% మరియు ఇతర ఆర్థిక ప్రాజెక్టులకు సంబంధించిన రూ.15,095.02 కోట్ల విలువైన 37 పనుల ప్యాకేజీకి సంబంధించి బోర్డు నిర?యాన్ని అమలు చేయడానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరెక్టర్‌కు అధికారం ఇచ్చే ప్రతిపాదనకై %గ్రాజ=జాా% అథారిటీ వారి తీర్మానానికై చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

11.జలవనరుల శాఖ:

-(%ఆ%) రూ.180.00 లక్షలతో ఎన్టీఆర్ జిల్లా వెలగలేరు వద్ద బుడమేరు డైవర్షన్ రెగ్యులేటర్ మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ వస్తువుల మరమ్మతులు మరియు పునరుద్ధరణ పనులకు మరియు

-(%ఆఆ%) రూ.3797.00 లక్షలతో బుడమేరు డైవర్షన్ ఛానల్ యొక్క %ఖవీ% 3.840 నుండి %ఖవీ% 4.340 వరకు కుడి, ఎడమల వరద నివారణ రక్షణ గోడలకు నిర్మించేందుకు పరిపాలనా అనుమతి కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

12. ఐటి, ఇ %ఁ% సి:

-ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ %ఁ% స్టార్టప్ పాలసీ (4.0) 2024-2029 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో స్టార్టప్ మరియు ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడానికి %ఙజుఇజ% విభాగానికి అవకాశం కల్పిస్తూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

13. పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ:

-రాష్ట్రంలో ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి %వీ/ం% ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, %వీ/ం% దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్, %వీ/ం% లులు గ్లోబల్ ఇంటర్నేషనల్, %వీ/ం% సత్యవేద రిజర్వ్ ఇన్ఫ్రాసిటీ (పి) లిమిటెడ్, %వీ/ం% ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు %వీ/ం% బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ ప్రైవేట్ లిమిటెడ్ (యాక్షన్ టెసా) పెట్టుబడి ప్రతిపాదనలకై తే.13.03.2025దీన జరిగిన సమావేశంలో %గాభ్రదీ% చేసిన సిఫార్సులకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

14. పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ:

-ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికుల గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మరియు పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.-ఈ నిర?యం వల్ల 93 వేల మంది చేనేత కార్మిక గృహాలకు మరియు 10,534 పవర్ లూమ్ యూనిట్లకు లబ్ధిచేకూర నుంది.

15.ఇంధన శాఖ

-%గ్రా% ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద అనంతపురము మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లో 4000 %వీజౌ% పునరుత్పాదక ఇంధన విద్యుత్ ప్రాజెక్టులను %వీ/ం. గ్రా చీ+జూ% హరిత అమృత్ లిమిటెడ్ ఏర్పాటు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

- 16.ఇంధన శాఖ

-అన్నమయ్య %ఁ% వైఎస్ఆర్ జిల్లాల్లో 1800 మెగావాట్ల ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ (%గాణాగ్రా%) ఏర్పాటు కోసం మెస్సర్స్ ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్కు అటవీ పరిరక్షణార్థం 350 హెక్టార్ల (864.87 ఎకరాలు) భూమిని కేటాయించేందుకు చేసిన ప్రతి పాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

17.ఇంధన శాఖ

-కొత్త పంప్ స్టోరేజ్ ప్రాజెక్టులు మరియు ఇతర పునరుత్పాదక ఇంధన (సౌర/తేలియాడే సౌర/పవన) ప్రాజెక్టుల అమలు కోసం %గాఎ% ఏర్పాటు కై %చీఁ్రా%తో చేసుకున్న %జీఎ% ఒప్పందాన్ని ఆమోదించడానికి %గ్రా+ఙచీజా% మేనేజింగ్ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

18.సాధారణ పరిపాలనా శాఖ (సమాచార %ఁ% పౌర సంబంధాలు)

-ముఖ్యమంత్రి కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు మూడు (03) ఫోటోగ్రాఫర్ పోస్టులు మరియు రెండు (02) వీడియోగ్రాఫర్ పోస్టులను జెట్ సోర్సింగ్ బేసిస్ పై తీసుకునేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-దీని వలన %+.ా.ఽ.దీ%.1983, +.గా.(×ధా=%), తేదీ 05.09.2019 లో

-జిల్లా కార్యాలయాలు మరియు కమిషనరేట్ ఆఫ్ %×ధా=% శాఖకు మంజూరు చేయబడిన (15) వీడియోగ్రాఫర్ పోస్టులలో ఒక (01) ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ పోస్టు, ఒక (01) అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్ పోస్టు మరియు రెండు (02) వీడియోగ్రాఫర్ పోస్టులను రద్దు చేసే ప్రతి పాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

19.వై.ఏ.టి. %ఁ% సి:

-వైయస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం దిగువపట్నం గ్రామంలో 'ఒబెరాయ్ విలాస్' రిసార్ట్ అభివృద్ధి కోసం మెస్సర్స్ ముంతాజ్ హోటల్స్ లిమిటెడ్ (ఒబెరాయ్ గ్రూప్) కు సంబంధించి గతంలో కేటాయించిన 50 ఎకరాల భూమిని మరియు ఆ స్థలానికి (45 మీటర్ల వెడల్పు) యాక్సెస్ రోడ్డును ఏర్పాటు చేస్తూ మరియు రివిల్యెన్మెంట్ కై తే. 13.03.2025 దీన జరిగిన సమావేశంలో రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు (%గాభ్రదీ%) తీసుకున్న నిర?యానికి సంబంధించిన ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఈ ప్రాజెక్టు వ్యవస్థాన వలన దాదాపు 1500 ఉద్యోగాలు రానున్నాయి.

20.వై.ఏ.టి. %ఁ% సి:

-విశాఖపట్నంలోని భీమిలి మండలం అన్నవరం గ్రామంలోని మెస్సర్స్ మేఫేర్ హోటల్స్ %ఁ% రిసార్ట్ లిమిటెడ్ కు సంబంధించి తే.13.03.2025 దీన జరిగిన సమావేశంలో రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు (%గాభ్రదీ%) తీసుకున్న నిర?యాలపై ఆమోదం కోసం చేసిన క్రింది ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఎ) విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం అన్నవరం గ్రామంలో కేటాయించిన 40.00 ఎకరాల భూమిని మెస్సర్స్ మేఫేర్ హోటల్స్ %ఁ% రిసార్ట్స్ లిమిటెడ్ కు హద్దులు నిర?యించడం.

-బి) చట్టపరమైన సంస్థను మెస్సర్స్ మేఫేర్ హోటల్స్ %ఁ% రిసార్ట్స్ లిమిటెడ్ నుండి మెస్సర్స్ మేఫేర్ హోటల్స్ %ఁ% రిసార్ట్స్ (వైజాగ్) ప్రైవేట్ లిమిటెడ్ కు మార్చడానికి ఆమోదం.

-సి) విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం అన్నవరం గ్రామంలోని మేఫేర్ బీచ్ రిసార్ట్ మరియు కన్వెన్షన్ కు మౌలిక వసతులైన రోడ్డు, విద్యుత్ మరియు నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను అందించే నిర?యం.

-ఈ ప్రాజెక్టు ఏర్పాటు వలన ప్రస్తుతానికి 200 మంది ఉద్యోగ అవకాశాలు కల్పనతో పాటు ఏడవ సంవత్సరం ప్రాజెక్టు పూర్తి అయ్యే సమయానికి అదనంగా 750 మంది ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి.

21.సాంఘిక సంక్షేమ శాఖ

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప-వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా, (రిటైర్డ్), ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికపై మంత్రుల బృందం సిఫార్సులకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

22.రెవిన్యూ శాఖ

-వై.ఎస్.ఆర్. జిల్లా పేరును వై.ఎస్.ఆర్. కడప జిల్లాగా మార్చాలనే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

23. పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

- "గా=%" తాడిగడప మునిసిపాలిటీ" ని "తాడిగడప మునిసిపాలిటీ" గా పేరు మారుస్తూ ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, 1965 షెడ్యూల్ %ఁ% యొక్క కాలమ్ 2లో %చీఁ%.1 ను సవరించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

# క్రికెట్ బుకీలు అరెస్ట్




ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 17 క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1.20 లక్షల నగదు, ఐదు సెల్ ఫోన్లను ప్రొద్దుటూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్కు సంబంధించిన బెట్టింగ్ నగదు లావాదేవీలు చూసుకుంటున్న సమయంలో అరెస్టు చేసినట్లు సీఐ రామక ృష్ణా?రెడ్డి, ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. విచారణలో మరికొందరి పేర్లు చెప్పారని వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు.

## వాలంటీర్ల సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



ప్రొద్దుటూరు పల్లె వెలుగు): ప్రతినిధి మార్చి 17 కూటమి ప్రభుత్వం వచ్చాక వాలంటీర్లకు అధిక జీతాలు అందిస్తామని చెప్పి వ్యవస్థే లేదని చెప్పడం సరికాదని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ వాలంటీర్ల సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. విజయవాడ వరదల సమయంలో వాలంటీర్లను వినియోగించుకోవాలి అని జీవో కూడా ఇచ్చిందని మండలిలో చూపించారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు.. అభినందనలు తెలిపిన తల్లిదండ్రులు...



గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా గడివేముల మండలం ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రంలో పదవ తరగతి పరీక్ష రాస్తున్న విజయ్ కుమార్ అను విద్యార్థి పరీక్ష పూర్తయిన అనంతరం బయటికి వస్తూ మూర్ఛ (ఫిట్స్) రావడంతో అక్కడే పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న గడివేముల పోలీస్ సిబ్బంది) రామక ృష్ణ,రామాచారిలు వెంటనే అప్రమత్తమై విద్యార్థిని తమ ఆధీనంలో తీసుకొని మూర్ఛ నివారణ కోసం తగు చర్యలు తీసుకొని విద్యార్థి మూర్ఛ (ఫిట్స్) నుండి కోరుకున్న అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు పోలీస్ సిబ్బంది రామక ృష్ణ? మరియు రామాచారిలకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు..

## దువ్వూరు టు జమ్మలమడుగు అక్రమ రేషన్ బియ్యం రవాణా...

**పట్టించుకోని సంబంధిత అధికారులు...**

**గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్న బియ్యం మాఫియా యాజమానులు ....**

**అవినీతి అక్రమాలను అరికట్టడంలో అధికారులు విఫలం...**

**సీసీ పుటేజ్ పర్యవేక్షణ లోపం సీసీ పుటేజ్ పర్యవేక్షణ ఉంటే ఎంతటి మాఫియానైనా అరికట్టవచ్చు...**

**దీనిపై జిల్లా కలెక్టర్ గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి..**



రాజుపాలెం మండలం పల్లె వెలుగు మార్చి 17 దువ్వూరు టు జమ్మలమడుగు అక్రమ రేషన్ రవాణా గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే బొలెరోలతో రేషన్ని సంబంధిత రైస్ మిల్ ఓనర్లకు చేరవేస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బియ్యం మాఫియా దాన్ని అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారు అదేవిధంగా ప్రజలవద్ద కేజీ బియ్యాన్ని 20 రూపాయలు పెట్టి కొంటూ ఆ బియ్యాన్ని రైస్ మిల్ ఓనర్లకు ఎక్కువ అమౌంట్ కు అమ్ముతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని వారు వాటిని పాలిష్ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు, దువ్వూరు నుండి జమ్మలమడుగు బొలెరోలలో అక్రమంగా తరలిస్తున్న బియ్యం దాన్నిపై గతంలో పేపర్లో ఉన్న ఆరోపణ ఆధారంగా అధికారులు చొరవ చూపి అక్రమ రవాణా అరికట్టాలని అదేవిధంగా సీసీ ఫుటేజ్ ఏర్పాటుచేసి అవినీతి అక్రమాలను అరికట్టాలని దీనిపై పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపి చర్యలు తీసుకొని మాఫియాను అరికట్టాలి..

# ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పట్ల: అగలి ఎంపీటీసీ నాగోజీ హర్షం

**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు మార్చి 17:** షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణను సమర్థిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను ఏకసభ్య కమిషన్ ను నియమించి కమిషన్ నివేదికను సమర్పించిన అనంతరం నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం లో ఆమోదం తెలుపుతూ నిర?యం తీసుకోవడం పట్ల టిడిపి దళిత సీనియర్ నాయకులు, అగలి ఎంపీటీసీ సభ్యులు నాగోజప్ప హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ. మొదటినుండి ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అండగా ఉండడమే కాకుండా 2000-04 మొదటి దశగా నాలుగేళ్లు, నేడు రెండవ దశగా వర్గీకరణ అమలు దిశగా పయనించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఎస్సీ 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబుకు మాదిగలు ఇతర ఎస్సి ఉప కులాలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.



# పౌష్టిక్ మిల్లెట్ బేకింగ్ శిక్షణ కార్యక్రమం




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి17** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు పట్టణంలో మండల పరిషత్ సమావేశ భవనంలో కానొఢేరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆస్ట్రేలియన్ కన్సిలేట్ వారి సౌజన్యంతో ఇండస్ట్రీస్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రోత్సాహంతో నిర్వహించిన స్వయం సహాయక పొదుపు మహిళలకు చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాల తయారీపై ఉచిత శిక్షణ కార్యక్రమం దిగ్విజయంగా సాగింది.ఈ కార్యక్రమంలో సిఓడబ్ల్యూఈ రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక,సిఓడబ్ల్యూఈ ట్రెజరర్ అపర? లు పాల్గొని,వారు మాట్లాడుతూ పొదుపు మహిళలకు ఐదు రోజులు పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని,మిల్లెట్స్ ద్వారా కేక్స్, బిస్కెట్స్,కుకీస్,చాక్లెట్స్,పిజ్జా,బ్రెడ్లు మొదలగునవి తయారుచేయు విధానం నేర్పించడం జరిగిందన్నారు.మహిళలు స్వయం ఉపాధికి ఇది ఒక మంచి అవకాశమని తెలియజేశారు.అనంతరం సిఎంఎం జయవర్ధన్ మాట్లాడుతూ మహిళలుకు ఆర్థికంగా జీవనోపాధికి దోహదపడుతుందని అన్నారు.మహిళలకు ఇది ఒక మంచి అవకాశంగా అభివరి?ంచారు.ఈ శిక్షణలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు.మరియు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి,ఎంపీడీవో బంగారమ్మ ఈ శిక్షణ కార్యక్రమమును అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సిహెచ్ విజయలక్ష్మి,మెప్మా టీం ఆర్గనైజర్ కే యోహాను మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బూజునూరు ఈద్గా దగ్గర మంచినీటి బోరు( చేతి పంపు)ఏర్పాటు..



**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పాణ్యం నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆదేశాలమేరకు పంటరామచంద్ర రెడ్డి సహకారంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ ఆధ్వర్యంలో గడివేముల బుజనూరు గ్రామాల మధ్య ఉన్న ఈద్గా పరిధిలో గ్రామంలో ఉన్న ముస్లిం సోదరులకు ఉపయోగపడే విధంగా మరియు,వేసవి కాలంలో రహదారి వెంట వెళ్తున్న ప్రజలకు మంచినీటిని అందించడం ఒక మహాభాగ్యం, వేసవిలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపడుతుండడంతో గ్రామాల ప్రజలుకు ఉపయోగపడే (చేతి పంపు) ఏర్పాటుకు కృషి చేసిన గ్రామ నాయకులకు అధికారులకు మరియు మరమ్మతుల నిర్వహిస్తున్న సిబ్బంది రంగస్వామి నూతన చేతి పంపు ఏర్పాటు చేశారు. ఇందుకుగ్రామ ప్రజలు పాణ్యం నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు శ్రీమతి గౌరు చరితరెడ్డికి,గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న పంట రామచంద్రారెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి,వీరికి బూజనూరు ముస్లిం సోదరులు మరియు గ్రామా ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు



**కేసముద్రం, మార్చి 17 పల్లె వెలుగు** కేసముద్రం మండల కేంద్రంలో ఆర్ యూ బి లేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో ఆర్యుబి వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా నీటి ప్రవాహం ఉండడం వల్ల అందులో విషపురుగులు తిరగడంతో ప్రజలు దాటేందుకు నానా కష్టాలు పడ్డారన్నారు. రైల్వే స్టేషన్ కు అవతలి వైపు, ఇవతల వైపు అనుసంధానంగా దాదాపు 10 గ్రామాల నుండి ప్రజలు నిత్యం అటువైపు నుంచి ఇటు, ఇటువైపు నుంచి అటు ఉన్న ఆర్ యు బి ద్వారానే ఇబ్బంది పడుతూనే ప్రయాణం చేశారన్నారు. ఆర్ యు బి మూతపడంతో వాహన చోదకులు, ప్రయాణికులు దాదాపు 5 కిలోమీటర్లు ప్రయాణం చేసి అవతల వైపుకు పోవడానికి నానా ప్రయాసలు పడుతున్నారని అన్నారు. అటువైపు రైల్వే మూడో లైను, ఇటు వైపు ఆర్ యు బి మరమ్మత్తులు చేపట్టడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలని అన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న17పల్లె వెలుగు** ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఈరోజు (17,03,2025) శ్రీమతి ఆర్ మధుమతి మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే భక్తి రంఖని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని సత్యనగారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భక్తి రంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గం గణపతి వధనం, శివపద భజనా, సర్వమంగళాదవ శివి. అంబా శాంభవి అఖిలాండేశ్వల కలాసగిరిలో ప్రమథగణములతో శంభో శంభో హరహరి శంకర జయ జయ శంకరా తదితర గీతాలను ఆర్, మధుమతి, జి. విశాలాక్షి గాయతీమణులు ఆలాపించమన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని శ్రీ ప్రసాద్, వయోలిన్ సహకారాన్ని శ్రీ శంకర్ అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్లకళ సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా రైదకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి..

## ఎస్సి వర్గీకరణ జేఏసీ మండల అధ్యక్షునిగా చెడుపల్లి ఎలేందర్ నియామకం.



**కేసముద్రం, మార్చి 17 పల్లె వెలుగు** ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ కేసముద్రం మండల అధ్యక్షునిగా చెడుపల్లి ఎలేందర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పందుల సారయ్య నియమిస్తూ సోమవారం నియామక పత్రం అందజేశారు. మండల అధ్యక్షునిగా ఎన్నికైన ఎలేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల సమస్య ల ను తొరలో పరిస్కారం ఆర్.డి. ఓ వసంత బాబు



**కళ్యాణ్దుర్గం (అనంతపురం జిల్లా ) మార్చ్ 17 పల్లె వెలుగు** కళ్యాణదుర్గం ఆర్ డి ఓ కార్యక్రమం లో సోమవారం ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుండి అర్జీ లు స్వీకరించారు.ఆర్ డి ఓ.మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీ కరించిన అర్జీలను అధికారుల తో విచారణ చేసి, సమస్య ల ను తొరగా పరిష్కారం చేస్తాం అని అర్జీదారులకు తెలియజేసారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకం

**- తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి ?3 లక్షలు అందించనున్నా రాష్ట్ర ప్రభుత్వం**

**- రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 17:పల్లె వెలుగు)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ? 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని

**యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత** ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది:

నిరుద్యోగిత రేటును తగ్గించండి.

స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి.

సామాజిక-ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి.

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క మాట్లాడుతూ, “ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి” అని అన్నారు కావున ములుగు జిల్లా లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకు తెలియచేయాలని మంత్రి గారు అన్నారు

## ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పట్ల హర్షం,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 17** షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణను సమర్థిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ అమలకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను ఏకసభ్య కమిషన్ ను నియమించి కమిషన్ నివేదికను సమర్పించిన అనంతరం నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం లో ఆమోదం తెలుపుతూ నిర?యం తీసుకోవడం పట్ల ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ. మొదటినుండి ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అండగా ఉండడమే కాకుండా 2000-2004 మొదటి దశగా నాలుగేళ్లు, నేడు రెండవ దశగా వర్గీకరణ అమలు దిశగా పయనించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఎస్సీ 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబుకు మాదిగలు ఇతర ఎస్సి ఉప కులాలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి.

## వీడ్కోలు సమావేశంలో హెచ్.ఎం కోట కనకయ్య.



**కేసముద్రం, మార్చి 17( పల్లె వెలుగు** పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు చక్కగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తాళ్లపూసపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. సోమవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వతరగతి చదువుతున్న విద్యార్థులచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు నిర్భయంగా వార్షిక పరీక్షలు రాసి అగ్రశ్రేణి ఫలితాలు సాధించి, లక్ష్యాన్ని సాధించడంతో పాటు తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా నూతన వస్త్రాలు ధరించి పాఠశాలకు హాజరు కాగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు చూపరులను విశేషంగా అలరించాయి. నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామ నివాసి పల్లపోతుల లక్ష్మీ నరసయ్య టెన్త్ క్లాస్ విద్యార్థులతో పాటు విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు, టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్కేల్స్, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం దేశబోయిన వెంకన్న, ఎస్.నరేష్ కుమార్, జి.శ్రీనివాస్, జి.గోపికృష?, ఎం. జావేదుల్ల బేగ్, టి.భార్గవి, ఎండి ఫహీమ్, జె.వీరస్వామి, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ చేరుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు

భారత్ లో ఐపీఎల్ మేనియా రాజుకుంటోంది. క్రికెట్ ఎంటర్టయిన్మెంట్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే ఐపీఎల్ మార్చి 22 నుంచి మే 25 వరకు జరగనున్నాయి.కాగా, యువ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తన తొలి మ్యాచ్ ను విశాఖ వేదికగా ఆడనుంది. ఈ నెల 24న ఆ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ తో ఢీకొంటుంది. ఈ మ్యాచ్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లు నేడు విశాఖ చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో ఢిల్లీ జట్టుకు అభిమానులు స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీ క్యాపిటల్స్ బృందం ప్రత్యేక బస్సులో నేరుగా తమకు కేటాయించిన హోటల్ కు వెళ్లిపోయింది. ఆటగాళ్లకు పటిష్ట భద్రతను కల్పించారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి.



**కేసముద్రం, మార్చి 17 పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో వడదెబ్బతో వ్యక్తి చనిపోయినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి వద్ద గుర్తు తెలియని మృతదేహాన్ని చూసిన ప్రజలు పోలీసులకు సమాచారం అందించగా మృతుడు పెదవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన దుంపల రాజు(48)గా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. సుతారీ కూలి పని చేస్తూ నెల రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్ళిపోయి సరిగా ఆహారం లేక వడ దెబ్బ తగిలి చనిపోయినట్లుగా గుర్తించారు. మృతుడి కుమారుడు సాయి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సీనియర్ బండ లాగుడు పందెంలో ఎద్దు మృతి



**పల్లె వెలుగు ప్రతినిధి మార్చి** గిద్దలూరు: ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం నరవ గ్రామంలో బండలాగు పందెంలో ఎద్దు మృతి చెందింది. తిండి నక్షత్రా రెడ్డి గారి ఎద్దు బండ లాగుతూ అకస్మాత్తుగా మృతి చెందడం జరిగినది బొడ్డిచర్ల గ్రామానికి చెందినది.. మరణించిన ఎద్దు కు నరవ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.. మరణించిన ఎద్దు యజమానికి కమిటీ వారు చందా రూపంలో మూడు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు (3.22.000-00) అందజేశారు.



# పైడాకుల అశోక్ గారి సవాలను స్వీకరిస్తున్నాం. బి.ఆర్.ఎస్( కెసిఆర్) గారి పాలనపై చర్చకు మేము సిద్ధం సమయం స్థలం నిర్ణయించండి



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు**
టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ నిన్న ములుగు జిల్లా కేంద్రంలో కార్యక్రమంలో ఆవేశపూరితంగా అనాలోచితంగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సవాళ్లను స్వీకరిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్ మరియు టిఆర్ఎస్ నాయకులు తెలిపారు 10 సంవత్సరాల కేసీఆర్ పాలన మీద మరియు 15 నెలల రేవంత్ రెడ్డి పాలన మీద చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన సవాళ్లు మరచిపోకుండా సమయాన్ని స్థలాన్ని తెలపాలని కోగిల మహేష్ అన్నారు.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐడాకుల అశోక్ గారు చేసిన సవాలకు కట్టుబడి చర్చకు సిద్ధం కావాలని తెలిపారు. .. పైడాకుల అశోక్ గారి స్వగ్రామమైన చల్వాయిలో ప్రజల మధ్య చర్చ పెడదామా???లేక మంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న జగ్గన్నపేటలో చర్చ పెడదామా?ములుగు అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర చర్చ పెడదామా? లేక గాంధీ చౌక్ దగ్గర చర్చ పెడదామా పైడాకుల అశోక్ గారు తెలపాలని కోగిల మహేష్ అన్నారు ... కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ములుగు జిల్లా అభివృద్ధి జరిగిందని ములుగు జిల్లా అభివృద్ధి కోసం కరకట్ట నిర్మాణం కోసం వైద్య వైద్య ఆరోగ్య వ్యాపార రంగాల కోసం అనేక నిధులు తెచ్చి మురుగు జిల్లాను రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానంలో ఉంచిన ఘనత కేసిఆర్ గారిది టిఆర్ఎస్ నాయకులదని పైడాకుల అశోక్ గారు గుర్తుంచుకోవాలని తెలిపారు. .. కేసీఆర్ పాలనలో ప్రజలు రామ రాజ్యంలో ఉన్నట్లు సుఖ సంతోషాలతో వెలసిల్లారని కానీ ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస పాలనలో ప్రజలు ఏమనుకుంటున్నారో ప్రత్యక్షంగా ప్రజలను అడుగుతే తెలుస్తుందని వారు తెలిపారు. .. ఇచ్చిన హామీలు అమలు చేయలేక విషయాలన్నింటిని తప్పుదోవ పట్టించాలని ఉద్దేశంతో కావాలనే కెసిఆర్ గారిపై టిఆర్ఎస్ నాయకుల పై చిల్లర మాటలు మాట్లాడుతున్నారని దమ్ముంటే ఆరు గారంటీలు అమలు చేసి చూపించాలని తెలిపారు.. ఇప్పటికీ గ్రామాల్లో కేసీఆర్ గారు వేసిన రోడ్లు అందిస్తున్న మిషన్ భగీరథ నీళ్లు, కళ్యాణ లక్ష్మి ,రైతు బంధు, రైతు బీమా, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య వైద్య సదుపాయాలు అందించారని కెసిఆర్ గారి పాలనలో జరిగిన ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి ఇలా చెప్పుకుంటూ పోతే కేసిఆర్ పాలన ప్రజల అభీష్టం మేరకు ప్రజల అభివృద్ధి కోసం జరిగిందని గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక 20% కమిషన్లు, అక్రమ దందాలు, భూ కబ్జాలు, అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు, ఇసుక దందా, ల్యాండ్ దందా ఇలా ములుగు జిల్లాలో ఎన్ని దంతాలు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారని కచ్చితంగా రాబోయే రోజుల్లో అబద్దాలు ప్రచారం చేస్తున్న ఇలాంటి నాయకులకు ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని కోకిల మహేష్ తెలిపారు గౌరవ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు స్థాయిని మించి కేసీఆర్ గారిపై విమర్శలు చేయొద్దని తన స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. . పైన ఉన్న ముఖ్యమంత్రి బూతుల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటుంటే కింద ఉన్న నాయకులు అబద్ధాల నాయకులుగా అబద్దాలను ప్రచారం చేసే నేతలుగా చలామణి అవుతున్నారని కోగిల మహేష్ అన్నారు... కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలను పెడుతున్న ఇబ్బందులను త్వరలోనే ప్రజల్లోకి పోయి వివరిస్తామని ఖచ్చితంగా ప్రజాక్షేత్రంలో రాబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని దమ్ముంటే ప్రజలకు రైతుబంధు, రైతు భీమా, తులం బంగారం, మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం, వృద్ధులకు వితంతులకు 4000 పింఛన్, విద్యార్థులకు స్కూటీలు రైతు కూలీలకు 12,000 మీరు హడావిడిగా ఇస్తానని ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,అది కాకుండా కేసీఆర్ గారి మీద మాట్లాడితే పెద్ద నాయకులు అయిపోతామని మాట్లాడడం మానుకోవాలని ఈ సందరరేగా వారు సూచించారు... చర్చల్లో అన్ని విషయాలు కూలంకషంగా వివరిస్తామని చర్చకు రావాలని వస్తారని ఆకాంక్షిస్తున్నట్లు కోగిల మహేష్ బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఖాసిం, ఎనగందుల మొగిలి, బొమ్మినేని సురేష్ రెడ్డి, ల్యాడ సుదర్శన్, ఎండి రియాజ్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు....

# పందుల యాకయ్య కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత.



**కేసముద్రం, మార్చి 17 పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి చైతన్య నగర్ కాలనీలో ఇటీవల అకాల మరణం చెందిన పందుల యాకయ్య కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన రాష్ట్ర ఓబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఒక క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్, ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, సొసకండ్ల సుభాష్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, బోళ్ల కట్టయ్య, ఉల్లి వెంకటేశ్వర్లు, కీర్తి సారయ్య, ఎస్.కె.యాకూబ్, వెన్ను ఎల్లయ్య తదితరులు పాల్గొని యాకయ్యకు నివాళులు అర్పించారు.

# ఈరోజు నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న...



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు :** మల్లంపల్లి మండలం దేవనగర్ వాస్తవ్యులు కనకం వెంకన్న- అరుణ గార్ల ద్వితీయ పుత్రుడు కనకం సునీల్ కుమార్- బిందు మాధవి లా వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న .. ఈ కార్యక్రమంలో బాధావత్ రాజ్ కుమార్, కన్నబోయిన విక్రమ్ యాదవ్, దేవేందర్ రెడ్డి, సుభాష్ కుమార్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# ములుగు జిల్లా గోవింధరావుపేట మండల కేంద్రంలో మాదిగ దండోరా నిరాహార దీక్షను ప్రారంభించిన వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రు నాయక్





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు**
గోవింధరావుపేట మండల కేంద్రం.లో జాతీయ రహదారి దుంపెల్లి గూడెం జాంక్షన్ లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్/ ఎం ఎస్ పి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఉద్యమ నేతలు, ముఖ్య అతిదులైన వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రు నాయక్లి దండోరా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ దీక్షా శిబిరములో ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ...... ఎస్సీల వర్గీకరణ అమలు చేయకపోతే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నియామకలో మాదిగ, మాదిగ ఉప కులాలకు తీవ్ర నష్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ నియమకాలు చేపడితే మాదిగలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగలు పద్మ శ్రీ మంద కృష?మాదిగ నాయకత్వంలో చేసిన పోరాటం ఉద్యోగాల కోసం అని అలాంటిది వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే మాదిగలకు ఏం న్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆగమేఘాల మీద అసెంబ్లీ లో బిల్లు పెట్టిన షెడ్యూల్డు కులాల వర్గీకరణ జాబితాలో తక్కువ జనాభా కలిగి ఎక్కువ ఉద్యోగాలు పొందిన కులాలు ఏ గ్రూపు కలిగి ఉండడం సి గ్రూపులో దేశంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి పొందిన మాల కులంలో ఉంచిన నేతాకానీ కులాన్ని ప్రత్యేకంగా గ్రూపును కేటాయించకుండా తప్పుల తడక ఉన్నటువంటి ఎస్ సి వర్గీకరణ నివేదిక ను సరి చేయకుండానే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4 నియామక ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అంటే మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలను ఇంకా పదేళ్ల పాటు ఉన్నత ఉద్యోగ రంగంలోకి రాకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రను ప్రజలు ప్రజా స్వామిక వాదులు గమనిస్తూన్నరని మాదిగ ఉపకులాల ప్రజలు చైతన్యం తో హక్కుల ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. ముమ్మాటికి మాదిగలకు మాదిగ ఉపకులాలకు, నేతకాని కులానికి, ప్రత్యేకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నష్టం చేస్తుందని దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలు, పద్మ శ్రీ మంద కృష?మాదిగ గారు చేస్తున్నా పోరాటాన్ని అర్థం చేసుకొని వెంటనే గ్రూప్ 1 , 2 , 3 నియామకాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగ మాదిగ ఉప కులాలకు రావాల్సిన ఉద్యోగాలు వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం వర్గీకరణ లేకుండా డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకాల్లో వర్గీకరణ అమల్లో లేకపోవడంతో మాదిగలకు 11 వందల ఉద్యోగాలు రావలసి ఉండగా మాదిగలకుమాదిగ ఉప కులాలకు కేవలం 300 నుంచి 400 వరకు మాత్రమే ఉద్యోగాలు వచ్చి దాదాపు 700 ఉద్యోగాలు మాదిగలు నష్టపోయారని అణగారిన జాతులను అట్టడుగుకు నెట్టి వేసే కుట్రలను మాదిగ దండోరా గమనిస్తుందని ఇలాంటి చర్యలు ప్రభుత్వం మానుకొని మాదిగల పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరుచున్నా%శీ దీక్షా శిబిరంనకు విచ్చేసి మద్దతు ప్రకటించిన ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, దీక్షలో ఉద్యమకారులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనగంధుల మొగిలిమాదిగ, మండల కార్యదర్శి జ%శీ%గిడి ప్రకాశ్ మాదిగ గోవిందరావుపేట గ్రామ బూత్ అధ్యక్షులు కేశపాక కార్తీక్ మాదిగ, మాదిగ డప్పు కళ మండలి మండల నాయకులు జన్ను సాంబయ్యమాదిగ, కొత్తపల్లి నరేష్ మాదిగ, గోపీదాస్ చిన్న సారయ్యమాదిగ, తెలంగాణ ఉద్యమ కారుల సీనియర్ నాయకులు ఎన్ హెచ్ ఆర్ సి మండల అధ్యక్షులు కొండి రమేష్ మహాజన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పసుల భద్రయ్య మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు అజ్మీరా రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు

**సామాజిక న్యాయ కృతజ్ఞతలతో**
**కల్లెపల్లి రమేష్ మాదిగ**
**ఎమ్మార్పీ ఎస్ ఎం ఎస్ పి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి.**



# బూర ముక్తేశ్వర్ ను పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య .



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు** గణపురం (జయశంకర్ భూపాలపల్లి జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి బూర ముక్తేశ్వర్ సోదరుడు ఇటీవల మరణించగా ఈరోజు దశదినకర్మ సందరరేగా వారి కుటుంబాన్ని ఘనపురం మండలంలోని మైలారం గ్రామంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ తో కలిసి పరామర్శించారు. మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇప్పకాయల రాధాకృష?, గణపురం మండల అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, గణేష్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కరపత్రావిష్కరణ.

**మార్చి 20 మహధర్నాను విజయవంతం చేయాలి.**

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు.**



**కేసముద్రం, మార్చి 17పల్లె వెలుగు :**కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మొలక మురళి అధ్యక్షతన చలో కలెక్టరేట్ ధర్నా కరపత్రావిష్కరణ చేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, మండల అధ్యక్షులు మొలక మురళి మాట్లాడుతూ జిల్లాలోని 80 వేల మంది కార్మికులు సంక్షేమ బోర్డు సభ్యులుగా చేరారని, ఇందులో 35 వేల మంది కార్మికులకు 2009 నుండి ఇప్పటి వరకు తమ సభ్యత్వ కార్డులు వివిధ కారణాలతో రెన్యువల్ కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని రెండు కార్యాలయాల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూముల ఇళ్లు ఇవ్వలేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలలు గడుస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ ప్రజలను మభ్యపెడుతూ కార్మికులకు పనులు లేక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కార్మికులకు పని దినాలు కల్పించి ఏపీలో ఇచ్చిన ఉచిత ఇసుక సరఫరాను తెలంగాణ ప్రభుత్వం కూడా ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. అర్హులై 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని, లేబర్ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ క్లెయిములు వెంటనే విడుదల చేయాలని, కార్మికుల పిల్లలకు ఉపకార వేతనం ఇవ్వాలని, జిల్లా అడ్వయిజరి కమిటీని ఏర్పాటు చేయాలని తదితర పది డిమాండ్లతో మార్చి 20న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. మండలంలో బిల్డింగ్ రంగంలో పని చేస్తున్న కార్మికులు ఒకరోజు పని బందు పెట్టుకొని ధర్నాలో పాల్గొనాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుంజపొడుగు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి ఉప్పలయ్య, ముప్పరవి, మండల శాఖ కార్యదర్శి పొడుగంటి రామ్మూర్తి, గ్రామాల అధ్యక్షులు మేకల వెంకన్న, దాసరి ఎల్లయ్య, కొండబోయిన వెంకన్న, రాజు, లింగాల వెంకన్న, ఇమ్రాన్, మహేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్నా రాష్ట్ర ప్రభుత్వం ..

**మలుగు జిల్లా ప్రతినిధి మార్చి 17 పల్లె వెలుగు:.** – రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు మార్చి 2025 నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని

**యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత** ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది: నిరుద్యోగిత రేటును తగ్గించండి. స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి. సామాజిక-ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క మాట్లాడుతూ, “ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి” అని అన్నారు కావున ములుగు జిల్లా లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకు తెలియచేయాలని మంత్రి అన్నారు



# చన్న బసవేశ్వర ఆలయానికి డాక్టర్ విజయ్ కుమార్ షెట్కార్ విరాళం అందజేత

**నాగల గిద్ద మండల్ మార్చి( 17 ) పల్లె వెలుగు**
సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని మావినెల్లిగ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చెన్నబసవేశ్వర ఆలయానికి డాక్టర్ విజయ్ కుమార్ షెట్కార్ వారి స్వగృహంలో రూ 1,51,000 (అక్షరాల ఒక లక్ష యాబై ఒకటి వైలు) విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మనోహర్ రావు పాటిల్, మాజీ సర్పంచ్ బస్వ రాజ్ ,గణపతి, జగప్ప, హన్మంత్ రావు పాటిల్ , చెన్నప్ప పాల్గొన్నారు.



# దళితుల మధ్య చిచ్చుపెట్టే పిచ్చి ప్రేలాపనలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మానుకోవాలి...

## బి ఆర్ ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 17 పల్లె వెలుగు)

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ చేసిన ఆరోపణలపై సవాలకు సిద్ధమని ప్రకటన చేస్తే సవాల్ స్వీకరించకుండా కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత బిడ్డలు ప్రస్తుతం ములుగులో పట్టణంలో లేకున్నా వారి ఫోటోలు వాడుతూ వారి పేరు మీద సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులలో నా యొక్క వ్యక్తిగత ప్రతిష్టను మార్చే విధంగా పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకోమని న్యాయస్థానాలను ఆశ్రయిస్తా! !లి కీర్తిశేషులు నల్లెల్ల కుమారస్వామి గారు నా రాజకీయ గురువు! ! అతను జెడ్పిటిసి గా పోటీ చేసిన సమయంలో ఎవరెవరు వెన్నుపోటు పొడిచారో అది నాకు అందరికీ వాళ్ళ కుటుంబ సభ్యులకు కూడా తెలుసు చనిపోయే ముందు అన్న నాతో మాట్లాడిన మాటలు మీరు ఎవరు ఏం చేశారో చెప్పిన తీరు పార్టీ అతనికి చేసిన అన్యాయాన్ని ప్రతిది నాకు చివరి రోజుల్లో చెప్పారు అది మా మధ్య ఉన్నటువంటి సంబంధం !! అలాగే అతనిని ఎంతో మానసిక ఇబ్బంది పెట్టి ఎవరెవరు అతని మరణానికి కారణమయ్యారో మీ కాంగ్రెస్ పార్టీ నాయకులను అడగండి చెబుతారు. ..అంతేగాని గురు శిష్యుల మధ్య తల్లిదండ్రుల నాకు రాజకీయ ఓనమాలు నేర్పిన నల్ల కుమారస్వామి మీద మా బంధం మీద అసత్యపు ఆరోపణలు చేయడం మీ రాజకీయ అవకాశాల కోసం అవసరాల కోసం దిగజారుడుతనానికి నిదర్శనం ఉద్యమకారుడిగా నా స్థాయి ఏంటో నా పనితనం ఏంటో ములుగు జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి తెలుసు! !అలాగే దళిత బంధు కోసం నేను మరియు రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఎలా పనిచేస్తున్నామో కూడా మా దళిత బిడ్డలందరికీ తెలుసు ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవాలి దళితుల భుజం మీద తుపాకీ పెట్టి దళితున్నే కాల్చాలని మీ దుర్బుద్ధిని ప్రజలందరికీ వివరిస్తా! ! నా దగ్గర పూర్తి సాక్షాదారాలు ఉన్నాయి. నిజంగా చిత్తశుద్ధి ఉంటే చర్చకు రండి తప్ప ఇలా అనవసరంగా దళిత బిడ్డల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నం చేస్తే ఖచ్చితంగా ఎదిరిస్తా!!! అలాగే రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ గారి మీద జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ రావు మీద నాగజ్యోతి మీద టిఆర్ఎస్




కుటుంబ సభ్యుల మీద ఎవరి మీద మీరు వ్యాఖ్యలు చేసిన వారిని ఇబ్బంది పెట్టే పనులు చేసిన కచ్చితంగా జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఉద్యమకారునిగా నేను ప్రతిక్షణం ప్రజల పక్షం నిలబడుతూనే ప్రజా గొంతుకగా వినిపిస్తా. పార్టీని రాబోయే రోజుల్లో అధికారంలోకి తీసుకురావడానికి అధికారం వచ్చాక మీలాంటి నాయకులకు ప్రజలతోనే బుద్ధి చెప్పే విధంగా నా కార్యాచరణ తీసుకుంటా! ఇప్పటికైనా దళితుల మధ్య చిచ్చుపెట్టే ఆలోచన మానుకుంటే మీకే మంచిది లేకపోతే దళితుల ఉసిరి తాకి మీ రాజకీయ జీవితాలు నాశనం అయిపోతాయి ఖబర్దార్ అని ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్ హెచ్చరించారు

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సవాలను స్వీకరిస్తున్నాం.



## బి.ఆర్.ఎస్( కెసిఆర్) పాలనపై చర్చకు మేము సిద్ధం సమయం స్థలం నిర్ణ యించండి :ములుగు టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్

ములుగు జిల్లా బ్యూరో (మార్చి 17 ) పల్లె వెలుగు

ములుగు జిల్లా కేంద్రంలో కార్యక్రమంలో ఆవేశపూరితంగా అనాలోచితంగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సవాళ్లను స్వీకరిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు 10 సంవత్సరాల కేసీఆర్ పాలన మీద మరియు 15 నెలల రేవంత్ రెడ్డి పాలన మీద చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన సవాళ్లు మరచిపోకుండా సమయాన్ని స్థలాన్ని తెలపాలని కోగిల మహేష్ అన్నారు.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చేసిన సవాలకు కట్టుబడి చర్చకు సిద్ధం కావాలని తెలిపారు. .. పైడాకుల అశోక్ స్వగ్రామమైన చల్వాయిలో ప్రజల మధ్య చర్చ పెడదామా???లేక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జగ్గన్నపేటలో చర్చ పెడదామా?ములుగు అంబేద్కర్ విగ్రహం దగ్గర చర్చ పెడదామా? లేక గాంధీ చౌక్ దగ్గర చర్చ పెడదామా ఉద్రేక భరితంగా పైడాకుల అశోక్ మీద విరుచుకుపడ్డారు... కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ములుగు జిల్లా అభివృద్ధి జరిగిందని ములుగు జిల్లా అభివృద్ధి కోసం కరకట్ట నిర్మాణం కోసం వైద్య వైద్య ఆరోగ్య వ్యాపార రంగాల కోసం అనేక నిధులు తెచ్చి ములుగు జిల్లాను రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానంలో ఉంచిన ఘనత కేసిఆర్ గారిది టిఆర్ఎస్ నాయకులదని పైడాకుల అశోక్ గుర్తుంచుకోవాలని తెలిపారు. .. కేసీఆర్ పాలనలో ప్రజలు రామ రాజ్యంలో ఉన్నట్లు సుఖ సంతోషాలతో వెలసిల్లారని కానీ ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస పాలనలో ప్రజలు ఏమనుకుంటున్నారో ప్రత్యక్షంగా ప్రజలను అడుగుతే తెలుస్తుందని వారు తెలిపారు. .. ఇచ్చిన హామీలు అమలు చేయలేక విషయాలన్నింటిని తప్పుదోవ పట్టించాలని ఉద్దేశంతో కావాలనే కెసిఆర్ గారిపై టిఆర్ఎస్ నాయకుల పై చిల్లర మాటలు మాట్లాడుతున్నారని దమ్ముంటే ఆరు గారంటీలు అమలు చేసి చూపించాలని తెలిపారు. ఇప్పటికీ గ్రామాల్లో కేసీఆర్ వేసిన రోడ్లు అందిస్తున్న మిషన్ భగీరథ నీళ్లు, కళ్యాణ లక్ష్మి ,రైతు బంధు, రైతు బీమా, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య వైద్య సదుపాయాలు అందించారని కెసిఆర్ పాలనలో జరిగిన ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి ఇలా చెప్పుకుంటూ పోతే కేసిఆర్ పాలన ప్రజల అభీష్టం మేరకు ప్రజల అభివృద్ధి కోసం జరిగిందని గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక 20% కమిషన్లు, అక్రమ దందాలు, భూ కబ్జాలు, అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు, ఇసుక దందా, ల్యాండ్ దందా ఇలా ములుగు జిల్లాలో ఎన్ని దంతాలు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారని కచ్చితంగా రాబోయే రోజుల్లో అబద్దాలు ప్రచారం చేస్తున్న ఇలాంటి నాయకులకు ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని కోకిల మహేష్ తెలిపారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ స్థాయిని మించి కేసీఆర్ గారిపై విమర్శలు చేయొద్దని తన స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. . పైన ఉన్న ముఖ్యమంత్రి బూతుల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటుంటే కింద ఉన్న నాయకులు అబద్ధాల నాయకులుగా అబద్దాలను ప్రచారం చేసే నేతలుగా చలామణి అవుతున్నారని కోగిల మహేష్ అన్నారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలను పెడుతున్న ఇబ్బందులను త్వరలోనే ప్రజల్లోకి పోయి వివరిస్తామని ఖచ్చితంగా ప్రజాక్షేత్రంలో రాబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని దమ్ముంటే ప్రజలకు రైతుబంధు, రైతు భీమా, తులం బంగారం, మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం, వ ృద్ధులకు వితంతులకు 4000 పింఛన్, విద్యార్థులకు స్కూటీలు రైతు కూలీలకు 12,000 మీరు హడావిడిగా ఇస్తానని ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,అది కాకుండా కేసీఆర్ మీద మాట్లాడితే పెద్ద నాయకులు అయిపోతామని మాట్లాడడం మానుకోవాలని ఈ సందరరేగా వారు సూచించారు... చర్చల్లో అన్ని విషయాలు కూలంకషంగా వివరిస్తామని చర్చకు రావాలని వస్తారని ఆకాంక్షిస్తున్నట్లు కోగిల మహేష్ బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఖాసిం, ఎనగందుల మొగిలి, బొమ్మినేని సురేష్ రెడ్డి, ల్యాడ సుదర్శన్, ఎండి రియాజ్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు....

# జ్ఞానంతోనే మనిషి వ్యక్తిత్వము ప్రకాశిస్తుంది!

ఈ ప్రపంచంలో చాలామంది భౌతిక ద ృష్టికే ప్రాధాన్యం ఇస్తుంటారు, కట్టుబొట్టూ గొప్పగా ఉంటే గొప్పవారని భావిస్తుంటారు, హంగు, ఆరాటాలు ప్రదర్శించేవారికే మర్యాదలు చేస్తుంటారు... కానీ అంతఃశుద్ధిని మించిన ఆభరణం లేదు, దాన్ని దర్శించలేని వ్యక్తులు అజ్ఞానులుగా మిగిలిపోతారు. పూర్వం జనక మహారాజు పండిత పరిషత్తు ఏర్పాటుచేశాడు, దానికి ఇంద్రాది దేవతలు కూడా హాజరయ్యారు, ఎళీళీషులు, మునులు, వేదపండితులు ఎందరో పరిషత్తులో పాల్గొన్నారు, ఆధ్యాత్మిక, తాత్విక విషయాలపై చర్చ మొదలైంది...కాసేపటికి అష్టావక్రుడు ఆ సభకు వచ్చాడు, జనక మహారాజు సింహాసనం నుంచి లేచి వచ్చి, అష్టావక్రుడికి సాదరంగా ఆహ్వానం పలికి, ఉచితాసనంపై కూర్చోబెట్టాడు... అష్టావక్రుణ్ని చూడగానే సభలోని పండితులంతా గొల్లుమని నవ్వుతారు, ఆయన శరీరంలోని వంకర్లను అందరూ హేళనగా చూడసాగారు, సభికులందరినీ చూసి అష్టావక్రుడూ పగలబడి నవ్వాడు... కాసేపటికి అంతా సర్దుకుంటుంది, సభ పూర్తయిన తర్వాత అందరూ ఎవరి విడిదికి వారు వెళ్లిపోతారు.. సభా మంటపంలో అష్టావక్రుడు, జనకుడు మాత్రమే ఉంటారు. అప్పుడు జనకుడు మునిని సమీపించి..."స్వామీ! సభలోని వారంతా మిమ్మల్ని చూసి నవ్వినందుకు వారి తరపున నేను క్షమాపణ కోరుతున్నాను" అన్నాడు. దానికి అష్టావక్రుడు ఫరవాలేదన్నట్లుగా తలూపుతాడు... కానీ, అష్టావక్రుడు ఎందుకు పగలబడి నవ్వాడో ఇంకా జనక మహారాజుకు అర్థం కాలేదు... అదే విషయాన్ని ఆయనను అడుగుతాడు... అప్పుడు అష్టావక్రుడు "మహారాజా! మీ సభలో వేదవేదాంగాలు ఔపోసన పట్టిన పండితులున్నారు, కానీ వారు జ్ఞానహీనులు, అందుకే వారిని చూసి నవ్వు ఆపుకోలేకపోయాను" అంటాడు. అంతటి పండితులను జ్ఞానహీనులు అనడంతో ఆశ్చర్యపోతాడు జనకుడు...అప్పుడు అష్టావక్రుడు "జనక మహారాజా! నువ్వు పండితులు, ఎళీళీషులు అని పరిచయం చేసినవారంతా భౌతికద ృష్టి కలవారు. ఎంత పాండిత్యం ఉన్నప్పటికీ, అనుభవంలో లేకపోతే అది మనిషిని కడతేర్చలేదు. ఈ విద్వాంసులు నా భౌతికదేహాన్ని చూశారే కానీ, దేహంలో వెలుగుతున్న ఆత్మను చూడలేకపోయారు, వారిది భౌతిక ద ృష్టే కానీ ఆధ్యాత్మిక ద ృష్టి కాదు.శవంతో సమానమైన దేహాన్ని చూశారే కానీ, శివ స్వరూపమైన ఆత్మను గుర్తించలేకపోయారు... కాబట్టి వారిది బాహ్య ద ృష్టి మాత్రమే! అంతర్ ద ృష్టి కాదు. ఏనాడైతే వాళ్లు సూక్ష్మద ృష్టిని, ఆత్మద ృష్టిని పెంపొందించుకుంటారో ఆనాడే వాళ్లు నిజమైన పండితులు అనిపించుకుంటారు... కాబట్టి రాజా! పండితులు కేవలం శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సరిపోదు, ఆత్మానుభూతిని, దైవద ృష్టిని అలవరచుకోవాలి, అప్పుడే మానవ జన్మ సార్థకమవుతుంది" అని వివరిస్తాడు. అష్టావక్రుడి సందేశం ఏ కాలానికైనా అన్వయమవుతుంది, అధికారం, హెూదాను బట్టి మనుషుల స్థాయిని గుర్తిస్తున్నారు...మంచితనానికి ఆస్తిపాస్తులు కొలమానాలు కావనే సత్యాన్ని చాలామంది విస్మరిస్తున్నారు. ఎవరికివారు పదిమందిలో గొప్పగా కనిపించడానికి లేనిపోని ఆరాటాలకు పోతున్నారు, నలుగురిలో గొప్పగా ఉండాలని తాహతుకు మించి ఖర్చుచేస్తున్నారు... కారణం, ఎదుటివారు తనను తక్కువగా అనుకుంటారనే భ్రమ! కానీ "నువ్వు నువ్వుగా ఉండగలగడం కన్నా గొప్ప విషయం మరొకటి ఉండద"న్న సత్యాన్ని విస్మరిస్తున్నారు. ఎవరి మెప్పు కోసమో ఆ గుణాన్ని వదులుకోవడం అజ్ఞానమే అవుతుంది, అలాగే, ఒక మనిషిని వారి రూపం, స్థాయిని బట్టికాకుండా అతని వ్యక్తిత్వాన్ని బట్టి గుర్తించడం నేర్చుకోవాలి.. ఎలాగైతే నిన్ను అవతలివాళ్లు గుర్తించాలని భావిస్తున్నావో, అలాగే నువ్వూ వారిని గుర్తించగలగాలి" అన్నది సత్యం. అదే ఆ మనిషి వ్యక్తిత్వమై ప్రకాశిస్తుంది...

పి.వి.సురేంద్ర, (రుద్రవరం ప్రతినిధి)





## రీపతిపండితారాధ్యుల సాంబమూర్తిగారి ప్రత్యేకకృషి ఏమిటి.బాలసుబ్రమణ్యం, శైలజ శ్యామసుందరం గారూ వారణాసి వేంకటేశ్వర్లూ మరెందరో ఈఉంఛ వృత్తిలో నిత్యమూ పాల్గొనేవారు.

రీపతిపండితారాధ్యుల సాంబమూర్తిగారి ప్రత్యేకక ృషి ఏమిటి.బాలసుబ్రమణ్యం, శైలజ శ్యామసుందరం గారూ వారణాసి వేంకటేశ్వర్లూ మరెందరో ఈఉంఛ వ ృత్తిలో నిత్యమూ పాల్గొనేవారు.

వేంకటేశ్వర శాస్త్రి గారు వేదాయపాళెంలో త్యాగరాజ స్వామి ఆలయం శాస్త్రోక్త పద్ధతిలో ప్రతిషి'ంపజేయడం ఈ కైంకర్యంలో భాగమే . 40 సంవత్సరాల క్రితం ప్రతిష' చేసిన ఈ ఆలయంలో మంత్ర శాస్త్ర విదులు, ఉపాసకులు , సంస్కృత ఆంధ్ర పండితులు పాటూరు శ్రీ హరి గారు చాలా కాలం అర్చకత్వం చేశారు. ఈనాటికీ ఆఆలయం నిత్య నైవేద్యాలతో విరాజిల్లుతూ ఉన్నది. నాలుగేళ్ళ క్రితం బాల సుబ్రహ్మణ్యం గారు వారి తండ్రిగారి నిలువెత్తు శిలా విగ్రహం కస్తూరిబాకళాక్షేత్రంలో భక్తుల అభిమానం తోడుకాగా ప్రతిష' చేయించి సాంబమూర్తి మూర్తి కనుల ముందు నిలిపి పిత ృభక్తి చాటుకొన్నారు. అందరి వందనాలకూ పాత్రులైనారు. సంగీత సరస్వతికి, వాగ్దేవికి

అపూర్వ కంఠాభరణం పండితారాధ్యుడు, భక్తజనోపాస్యుడు మన సాంబమూర్తి.



# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



ములుగు జిల్లా బ్యూరో మార్చి 17 పల్లె వెలుగుఅనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని ఓ మహిళ మ ృతి చెందింది. ఈ ఘటన సోమవారం సాయంత్రం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కాటాపూర్ గ్రామం బెస్తగుంపు కు చెందిన కొంకతి లక్ష్మయ్య- ఎల్లమ్మ ల కూతురు "మునిగల(కొంకతి)ఈశ్వరి (34)" గత సుమారు 13 సంవత్సరాల క్రితం మణుగూరు మండల లో నీ ఓ గ్రామంలో మునిగల సూర్యనారాయణ తో వివాహం జరిగింది. భర్త తో గొడవలు, మనస్పర్ధలు రావడంతో చిన్న కొడుకును తీసుకొని వచ్చి తల్లి గారి ఇంటి వద్దనే కాటాపూర్ లోనే సుమారు పది సంవత్సరాల నుండి జీవనం కొనసాగిస్తుంది. ఆ ఒక్క కొడుకును చదివించుకుంటూ జీవిస్తుంది. అప్పులు ఉండడంతో కాటాపూర్ ల్లోని బెస్తగుంపులో ఉన్న ఇల్లును అమ్ముకొని కాటాపూర్ ఎస్సీ కాలనీ లో ఒకరి ఇంట్లో ఉంటుంది. అకస్మాత్తుగా ఆ ఇంట్లో ఆమె ఉరి వేసుకుని మ ృతి చెందినట్లు తెలిపారు. ఆమెకు మునిగల శశాంక్ అనే 13 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ఆ పిల్లవాడు తల్లి మ ృతదేహం వద్ద ఏడుస్తుంటే అందర్నీ కంటనీరు పెట్టించింది. కాగా ఆమెకు ఒంటిపైన గాయాలు ఉన్నట్లు సమాచారం. ఉరి పెట్టుకుని మహిళ మ ృతి చెందితే పోలీసులు వచ్చి పంచినామా చేసేంతవరకు బాడీని తీయకూడదు. కానీ పోలీసులు రాకముందే ఉరితాడు కోసి డెడ్ బాడీని మంచంపై ఉంచారు. చుట్టూ పక్కల వారితో గొడవ జరిగిందని కూడా సమాచారం. పక్కపంటివారు (పొరుగువారు) కొట్టి ఉరి తొలగించినట్లు వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన బలగంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారం ప్రభుత్వ ఆస్పటల్కు తరలించారు. తాడ్వాయి పోలీసులు ఆ మహిళ ఉరి వేసుకొని మ ృతి చెందిందా (సూసైడ్)? ఎవరైనా చంపి ఉరి వేశారా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ములుగు జిల్లా బ్యూరో మార్చి 17 పల్లె వెలుగు తాడ్వాయి మండలం లింగాలగ్రామపంచాయతీ పరిధిలోని బోటి లింగాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఊకే ఎలక్క సోదరుని కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మ ృతిచెందగా వారి దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో వారి కుటుంబాని పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దశదినకర్మకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, మాజీ ఎంపీటీసీ ఊకె పోతురాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకె నాగేశ్వరరావు, సతీష్, ముజఫర్, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# చావు అంటే ఏమిటి..?

మంత్రాలయం మార్చి17 పల్లె వెలుగు (ప్రతినిధి) చావు అనేది భౌతిక శరీరానికి మాత్రమే! ఈ శరీరం కొన్ని అణువుల సముదాయం. ఈసముదాయానికి కొంత కాల పరిమితి మాత్రమే ఉంటుంది. చావు అనేది 'నేను' అనబడే నాకు కాదు. ఈభౌతిక శరీరానికి మాత్రమే! చావు తర్వాత ఏమవుతుంది..? చావు తరువాత ఆత్మ, సూక్ష్మ శరీరంతో (ఏడు శరీరాలలో ఒకటి) సూక్ష్మ లోకాలకు వెళ్తుంది. అయితే నేను చిరంజీవినా.? జీవి ఎప్పుడూ చిరకాలంగా ఉండేదే! చావు, నాశనం అనేవి లేవు. ప్రతి జీవి యొక్క పరమార్థం పరిపూర?తను సాధించడమే. పరిపూర?త ఎప్పుడు కలుగుతుంది..? మనం ఈభౌతిక శరీరంలో ఉండి, అన్ని పాత్రలు ధరించి, ప్రతి ఒక్క పాఠము నేర్చుకొని పరిపూర?ం అయినప్పుడు మాత్రమే. నేను ఈశరీరాన్ని ఎన్నిసార్లు దాల్చాలి.? మనం ప్రతి జీవితంలోనూ ఏమి నేర్చుకోవాలో ముందుగానే మన జీవాత్మ నిర?యించు కుంటుంది. మన లక్ష్యం నెరవేర్చేవరకు మళ్ళీ మళ్ళీ జన్మ ఎత్తవలసి వస్తుంది. మన లక్ష్యం ఈ భౌతిక జీవితంలోనే నెరవేర్చాలి. అమ్మ కడుపులో ఉన్నప్పుడు ఆత్మ రూపంలో ఉన్న జీవుడు నిర?యించు కుంటాడు కానీ భూమ్మీద పడగానే మాయకు లోబడతాడు. అయితే, నేను ఈ శరీరం కాదా. అవును, మనం ఈభౌతిక శరీరం కాదు! ప్రతి ఉదయం మనం స్నానం చేసి వేరే దుస్తులు మార్చినట్లు, ఈ జన్మ తరువాత ఇంకో జన్మ తీసుకుంటాము అప్పుడు ఇంకొక శరీరము దాల్చుతాము, కానీ ఆత్మ ఒకటే. మనం వేసుకొనే బట్టలను జాగ్రత్తగా చూసుకొన్నట్లే ఈ శరీరాన్ని కూడా మనం జాగ్రత్తగా చూసుకుంటూ మన ఆత్మ అసలు ఎందుకు వచ్చింది ఈ భూమ్మీదికి అని తెలుసుకునే ప్రయత్నం చేస్తూ దానికి తగినట్లు సాధన చేయాలి. పదే పదే దుస్తులు మార్చు కోవడానికే మనకి చిరాకు వస్తుంది కదా! పాపం జీవాత్మ పదే పదే శరీరాలు మార్చు కోవటానికి అంత బాధ పడుతుంది.

# విజయ్ ను టార్గెట్ చేసిన అన్నామలై



టీవీకే పార్టీ అధ్యక్షుడు, హీరో విజయ్‌పై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తీవ్ర స్థాయిలో విమర్శలు డీఎంకే మళ్లీ అధికారంలోకి రావాలన్న రహస్య అజెండాతో విజయ్ టీవికే పార్టీ పని చేస్తోందని ఆరోపణ ప్రజల్లోకి వచ్చి పోరాటం చేయడం అంటే షూటింగ్ చేస్తూ ఓ లెటర్ రాసి పంపడం కాదని వ్యాఖ టీవీకే పార్టీ అధ్యక్షుడు, హీరో విజయ్‌పై తీవ్ర స్థాయిలో బీజేపీ చీఫ్ అన్నామలై విమర్శలు గుప్పించారు. విజయ్ వర్క్ ఫ్రమ్ హెూం పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. విజయ్‌కి 50 ఎళ్లు వచ్చిన తర్వాత రాజకీయాల్లోకి రావాలని అనిపించిందా అని ప్రశ్నించారు. 30 ఏళ్ల వయసులో విజయ్ ఎక్కడ ఉన్నాడు ? ఏమి చేశాడని నిలదీశాడు డ్రామాలు ఆడుతున్నది విజయ్..బీజేపీ కాదని అన్నామలై అన్నారు. డీఎంకే పార్టీకి విజయ పార్టీ బీ టీమ్ అని విమర్శించారు. డీఎంకే మళ్లీ అధికారంలోకి రావాలన్న రహస్య అజెండాలో భాగంగా విజయ్ టీవికే పార్టీ పని చేస్తోందని అన్నారు. విజయ్ పరిధి దాటి మాట్లాడే ముందు ఆలోచించాలన్నారు. విజయ్‌కి చేతనైతే ప్రజల్లోకి వచ్చి పోరాటం చేయాలని, షూటింగ్ చేస్తూ ఓ లెటర్ రాసి పంపడం కాదని ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యల గురించి విజయ్‌కు ఏమి తెలుసని అన్నామలై ప్రశ్నించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com